నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | సెప్టెంబర్ 25, 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యేను కలిసిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులుగా నియామకమైన జిల్లా శంకర్ ఆదివారం దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. బీఆర్ఎస్‌వీ నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పనిచేస్తున్న జిల్లా శంకర్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, కౌన్సిలర్ విరమోని అంజిగౌడ్, పొట్ట మధు, సయ్యద్, ముదిగొండ హరిదాస్, జమీర్, తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ వాసికి రాష్ట్రస్థాయి ర్యాంకు

నవతెలంగాణ-నకిరేకల్

టీఎస్ పీఎస్సీ నిర్వహించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫలితాల్లో సివిల్ ఇంజనీరింగ్ విభాగం మెరిట్ లిస్ట్‌లో నకిరేకల్ పట్టణానికి చెందిన భూత్కూరి వెంకటరెడ్డి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించారు. నకిరేకల్‌కు చెందిన భూత్కూరి మధుసూదన్‌రెడ్డి, భాగ్యలక్ష్మిల కుమారుడు భూత్కూరి వెంకటరెడ్డి స్థానిక ప్రయివేటు పాఠశాలలో 7వ తరగతి వరకు, కోదాడలోని ప్రయివేటు పాఠశాలలో 10వ తరగతి వరకు చదివారు. అనంతరం హైద్రాబాద్‌లోని సీబీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేసి రెండు సార్లు ఏఈఈ పరీక్ష రాసినా రాకపోవడంతో నిరాశ చెందకుండా ప్రైవేటు ఇనిస్టిట్యూట్‌లో కోచింగ్ తీసుకుని 2023 మే లో ఏఈఈ పరీక్ష రాయగా ఇటీవల వెలువడిన ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించారు. కాగా తండ్రి ఎలక్ట్రికల్ షాపు నిర్వహిస్తుండగా తల్లి భాగ్యలక్ష్మి గృహిణి. ఏఈఈ పరీక్షలో మొదటి ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులతో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు.



నిరంకుశంగా వ్యవహరిస్తే గుణపాఠం తప్పదు

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తమ న్యాయమైన డిమాండ్ల కోసం చట్టబద్ధంగా నోటీస్ ఇచ్చి సమ్మె చేస్తున్న



నల్లగొండ కలెక్టరేట్

అంగన్వాడీ ఉద్యోగుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి హెచ్చరించారు. ఆదివారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో అంగన్వాడీలు మానవహారం నిర్వహించారు. అంగన్వాడీల సమ్మె 14వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతూ అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టించడం దిక్కుమాలిన చర్య అని విమర్శించారు. పోరాడే సంఘాలను చర్చలకు పిలవకుండా భజన సంఘాలను పిలవడం అప్రజా స్వామికమన్నారు. పాత పద్ధతిలోనే అంగన్వాడీ ఉద్యోగులను మోసం చేస్తూ ఐసీడీఎస్ మంత్రి హామీలు ఉన్నాయని తెలిపారు. మంత్రి హామీలు సమస్యలను పరిస్కారం చేయక పోగా మరింత అసంతృప్తినీ పెంచిందని, సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సెప్టెంబర్ 12 ఐసీడీఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ అత్యంత దుర్మార్గమైన పద్ధతినీ అనుసరించి పోరాటంలో లేని సంఘాలతో చర్చలు జరిపిందని ఆరోపించారు. అతి ముఖ్యమైన డిమాండ్స్ పర్మినెంట్, కనీసవేతనం, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు తదితర ముఖ్యమైన డిమాండ్స్‌ను ఏవి కూడా ప్రస్తావించలేదన్నారు. షరతులు అనే అంశం మినీ టీచర్లకు ప్రమాదకరంగా మారిందని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ మళ్లీ పాతదే ప్రకటించారని అన్నారు. మంత్రి చర్చలు అప్రజాస్వామికంగా జరిగాయని మండిపడ్డారు. ఈ మోసపూరిత విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.



మిర్యాలగూడలో..

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. సలీం, జిల్లా నాయకులు అద్దంకి నర్సింహ్మ జిల్లా కమిటీ సభ్యులు సలివోజు సైదాచారి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.విజయలక్ష్మి, రత్నమాల, ప్రకృతాంబ, కే. సరిత, ప్రమీల పార్వతి, కళ్యాణి, మాదమ్మ, సముద్రమ్మ, నాగమణి, విజయలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారం 14 రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా ఆదివారం ఒంటి కాలుపై నిలబడి దండం పెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్వతి ప్రమీల, నిర్మల, రాదాబాయ్, అరుణ, రషీద, వజ్రమ్మ భాగ్యమ్మ, భవాని, బేగం, ఎస్‌కే.సైదాబీ, నాగమణి, ఎల్లమ్మ, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండలో..

దేవరకొండ : దేవరకొండ లో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం 14 వ రోజు అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా ప్రాజెక్ట్ ఆఫీస్ ముందు నిర్వహించారు. ఈ సమ్మెలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు వనము రాధిక మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా నాయకులు మమత, అరుణ, నాగమణి, శాంతా బాయి, మణమ్మ స్వప్న ప్రభావతి, చేంద్రకల, ఎల్లమ్మ, బగ్యమ్మ, జ్యోతీ, గోపిక, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్.లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

వైద్య ఆరోగ్య శాఖలో ప్రజలకు అనేక రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్‌కు 18 వేల ఫిక్స్ వేతనం అమలు చేయాలని ఈనెల 25 నుండి నిర్వహించే రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెను నల్లగొండ జిల్లాలో జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 32 సంవత్సరాలుగా, మైదాన ప్రాంతంలో గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని, ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగులు పొందారు, రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్‌లైన్ పనిచేయడం తో పాటు బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారని తెలిపారు. ఆశాల అన్ని సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో ప్రభుత్వం, ఆశల ఆవేశానికి గురికాక తప్పదు అని హెచ్చరించారు. అనేక దఫాలుగా నిరసన కార్యక్రమాలు తెలియజేసిన ప్రభుత్వం స్పందించకపోవడం వల్లనే ఈనెల 25 నుండి సమ్మెకు వెళ్తున్నామని, సమ్మెను విజయవంతం చేయాలని ఆశాలకు పిలుపునిచ్చారు. సమ్మె వల్ల ప్రజలు పడే ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

ఎంజీయూ నూతన భవనాల పరిశీలన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించిన ఇంజనీరింగ్ కళాశాల భవనం, స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఎగ్జామినేషన్ బ్రాంచ్ ప్రారంభోత్సవాలు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కేటీఆర్, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. నల్లగొండ పట్టణంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో భాగంగా విశ్వవిద్యాలయాల భవనాల ప్రారంభాల కార్యక్రమం సైతం పరిశీలనలో ఉన్న దృష్ట్యా, నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులతో క్షేత్ర పర్యటన చేసి నూతన భవనాలను పరిశీలించారు. ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి నిర్మాణాల వివరాలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపాల్ చైర్మెన్ సైదిరెడ్డి, పాలకమండలి సభ్యులు కృష్ణారెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ మిరియాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం సరంపేట గ్రామంలో ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మెన్ వేద రజిని సాయిచంద్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్‌పై గౌరవాన్ని, ఔన్నత్యాన్ని చాటే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ నగరం నడిబొడ్డున దేశం గర్వించే విధంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించారన్నారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవ ముందు మనం ఎంత చేసిన ఆయనకు తక్కువే అవుతుందన్నారు. విగ్రహ దాత,మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా గ్రామానికి ఇన్‌చార్జిగా వ్యవహరించిన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మాల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దంటు జగదీశ్వర్, రైతుబంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ, దళిత బంధు జిల్లా డైరెక్టర్ లవంగి నరసింహ, సర్పంచ్ వెన్నెమల్ల వెంకటమ్మ మధుకర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు వర్కాల వెంకటేష్, మాల మహానాడు రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నీటి కోసం భగీరథ యత్నం

- నీరందక ప్రజల ఇక్కట్లు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

నవతెలంగాణ-వేములపల్లి



అధికారుల, పాలకుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తున్న కనీస సౌకర్యాలు కరువైతున్నాయి. మండలంలోని కామేపల్లిగూడెం గ్రామంలో కొత్త కాలనీలో నీరందక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పథకం ద్వారా నీరు అందడం లేదని వాపోయారు. తాగునీటి కోసం ప్రయివేట్ వాటర్ ప్లాంట్లకు వెళ్లి డబ్బులు వెచ్చించి దాహం తీర్చుకుంటున్నారు. కాలనీ ఎత్తు ప్రాంతంలో ఉండటం వల్ల స్థానికంగా ఏర్పాటు చేసిన వాటర్ సప్లై వారికి అందడం లేదు. గృహ అవసరాలకు నీరు దొరక్క ఇబ్బందులు పడుతున్నామన్నారు. నీటి అవసరాలకు వేసిన బోరులో మోటార్ బిగించి పైపులైన్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రజలే తమ సొంత ఖర్చులతో హాఫ్ హెచ్‌పీ విద్యుత్ మోటర్లను బిగించి నీటి అవసరాలు తీర్చుకుంటున్నారు. ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ ఉన్నప్పటికీ నీటి సరఫరా చేయకపోవడం శోచనీయం. విద్యుత్ సరఫరా ఉంటేనే నీరు లభించే పరిస్థితి నెలకొంది. అధికారులు దృష్టిసారించి మోటార్ బిగించి పైపులైన్ల ద్వారా నీటి సరఫరా చేసి ప్రజలకు నీటి కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

వైద్య చికిత్సలకు సదస్సు మరింత దోహదం

- ముగిసిన ఈఎన్‌టీ రాష్ట్ర సదస్సు

నవతెలంగాణ-మిర్యాలగూడ



చెవి, ముక్కు, గొంతు వైద్య చికిత్సలను మరింత నైపుణ్యం, మెరుగ్గా చేసేందుకు మిర్యాలగూడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఈఎన్టీ(ఏఓఐ) సదస్సు దోహద పడుతుందని ఏఓఐ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డీ.శేఖర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ చైర్మెన్ డాక్టర్ ఎమ్మనుయెల్, డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సదస్సు ముగింపు అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ సదస్సుకు ఊహించిన విధంగా రాష్ట్రంలోని 31జిల్లాల నుండి వైద్యులు, పీజీ విద్యార్థులు, 500 మంది ప్రతినిధులు హాజరయ్యారని, ఉత్సాహ పూరిత వాతావరణంలో ఈఎన్‌టీ వైద్య రంగంలో నూతన ఆవిష్కరణలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై నిపుణులైన వైద్యులు చర్చ, ప్రసంగాలలో పాల్గొని జూనియర్లకు విషయ పరిజ్ఞానం కల్పించారని వారన్నారు. చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సలు సుమారు 12 మిర్యాలగూడలోని రివర్ ఆస్పత్రిలో నిర్వహించి ప్రత్యక్ష ప్రసారం చేసి సీనియర్, జూనియర్ డాక్టర్స్‌కు మరింత అర్థమయ్యేలా అవగాహన కల్పించారని వారన్నారు. ప్యానల్ డిస్కషన్‌ను డాక్టర్ అషీస్ బోస్, క్విజ్ ను డాక్టర్ మోహన్‌రెడ్డి, వస్కులర్ మేనేజ్ మెంట్ పై డాక్టర్ లావణ్య లైవ్ సర్జరీపై డాక్టర్లు రమేష్ కిరణ్, శోభన్‌బాబు, వెంకట్రామిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, డీ.శేఖర్‌రెడ్డి, సత్యకిరన్, అరుణ కుమారి, ఏ విధంగా పేపర్ ప్రెజెంటేషన్ చేయాలనే అంశంపై డాక్టర్ ఎల్సుధాకర్ రెడ్డి లు వివరించారని తెలిపారు. మొత్తం సదస్సు భారీ విజయవంత మైందని తెలిపారు. వారి వెంట డాక్టర్లు గంగా వరప్రసాద్, రాకేష్ ఉన్నారు.

అభివృద్ధి పనుల నిర్మాణాలు పూర్తి చేయాలి

- అక్టోబర్‌లో మంత్రి కేటీఆర్ పర్యటన
- పనులను పరిశీలించిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



అభివృద్ధి పనులను త్వరితగతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఆదేశించారు. ఆదివారం నిర్మాణంలో ఉన్న పలు అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్‌లో మంత్రి కేటీఆర్ పర్యటన మిర్యాలగూడలో ఉంటుందని, అప్పటిలోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నారు. నాణ్యతతో పనులను వేగవంతం చేయాలన్నారు. మినీ రవీంద్ర భారతి, ట్యాంక్ బండ్, ఇతర అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలన్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, ఆర్ అండ్ బీ డీఈ గణేష్, మున్సిపల్ ఇంజనీర్ సాయి లక్ష్మీ, కాంట్రాక్టర్ వింజం శ్రీధర్, కమిషనర్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

27 న మిర్యాలగూడ బంద్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడను జిల్లా చేయాలని 27 న మిర్యాలగూడ బంద్ నిర్వహిస్తున్నామని దానిని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ కోరారు. ఆదివారం మిర్యాలగూడ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా ఏర్పాటే ఏకైక లక్ష్యంతో బంద్‌కు పిలుపు ఇచ్చామని వ్యాపార, వాణిజ్య వర్గాలు మద్దతు పలకాలని కోరారు. పాలకపక్షాలు స్పందించాలని, వెంటనే జిల్లా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. బంద్‌కు విద్య సంస్థలు, రాజకీయ పార్టీలు, అనుబంధ సంఘాలు, విద్యార్థి, యువజన, మహిళ, కుల సంఘాలు మద్దతు పలకాలని కోరారు. ఈ సమావేశంలో నీల మోహన్‌రావు, ఎంపీటీసీ సైదులు, కోల సైదులు, డాక్టర్ రాజు, కళాకారుడు దారం మల్లేష్ యాదవ్, దశరథ్ నాయక్, దుర్గాప్రసాద్, కోటయ్య, జయరాజు, కొత్తపల్లి సైదులు, పోగుల సైదులు గౌడ్, రజక సంఘం అధ్యక్షులు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయండి

- మహిళల రక్షణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం
- మహిళా రక్షణలో ఐద్వాది క్రియాశీలక పాత్ర
- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మహిళా హక్కుల రక్షణ.. భద్రత.. భరోసాకై అక్టోబర్ 5న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని భాస్కర్ టాకీస్ వద్ద జీపు ప్రచార జాత సభను ఆమె ప్రారంభించి మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మహిళలపై ఆకృత్యాలు ఎక్కువ అయ్యాయని ఆరోపించారు. బేటి బచావో బేటి పడావో అని చెప్తున్న బీజేపీ ప్రభుత్వం నేరగాళ్లకే కొమ్ము కాస్తుందని విమర్శించారు. అత్యాచారాలకు లైంగిక వేధింపులకు పాల్పడేవారిలో బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ లాంటి వారే అగ్రస్థానంలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలపై దాడులను నివారించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యమైందన్నారు. మహిళా హక్కుల కోసం పోరాడుతున్న అతిపెద్ద మహిళా సంఘంగా ఐద్వా క్రియాశీలక పాత్ర పోషిస్తూ మహిళల పట్ల జరుగుతున్న వివిధ సంఘటన పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ మహిళలను రక్షించుకోవడం కోసం, మరిన్ని హక్కులను సాధించుకోవడం బలమైన ఉద్యమాలను నిర్మించిందన్నారు. అందులో బాగంగానే అక్టోబర్ 5 న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున మహిళలను సమీకరించి నిర్వహిస్తున్నామని ఇందుకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున కదిలి రావాలని ప్రభావతి పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలే బోయిన వరలక్ష్మి మాట్లాడుతూ మహిళా స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను కాపాడడం కంటే వారి హక్కులను ఏలా కాలరాయాలో బీజేపీ ప్రభుత్వం శతవిధాల ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, పాదూరి గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యురాలు గోలి వెంకటమ్మ, బొల్లేపల్లి మంజుల, ఎస్‌కే. సుల్తానా, జంజిరాల ఉమా, చిన్నపాక మంజుల తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో అక్రమాలపై కలెక్టర్ స్పందించాలి'

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ డివిజన్ పరిధిలోని ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై జిల్లా కలెక్టర్ స్పందించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బూడిగ వెంకటేష్ పేర్కొన్నారు. ఆదివారం ఎస్సీ హాస్టళ్లను ఆయన సందర్శించి మాట్లాడారు. నియోజకవర్గంలో హాస్టల్లో విద్యార్థుల సంఖ్యకు హెచ్‌డబ్ల్యూఓ చేసే మెస్ చార్జీలకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని నష్టం కలిగించుకుంటూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఎస్సీ డీడీ స్పందించకపోవడం బాధాకరమన్నారు. సంక్షేమ హాస్టళ్లను పక్కదారి పట్టిస్తూ విద్యార్థుల కు నాసిరకం అయిన భోజనం అందిస్తున్న ఎస్సీ డీడీ పట్టించుకోవడం లేదన్నారు. గత కొద్ది రోజులుగా విద్యార్థులకు నీళ్ళచారు, మజ్జిగ పోసి పెడుతున్నారని అన్నారు. ఇన్‌చార్జి హెచ్‌డబ్ల్యూఓ ఎప్పుడూ వచ్చి పోతరో విద్యార్థులకే తెలియదన్నారు. సూర్యాపేట జిల్లా నుండి నల్లగొండ జిల్లా కేంద్రానికి డిప్యూటేషన్ మీద రాగానే ఆరోగ్య సమస్య పరిష్కారం అయ్యిందా అని ప్రశ్నించారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

కత్తిపోట్ల నిందితుల అరెస్టు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద జరిగిన కత్తిపోట్ల ఘర్షణలో కారుకులైన ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ వెంకటగిరి తెలిపారు. డీసీఎం ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఊరేగింపులో సుంకర బోయిన వెంకన్నపై కత్తితో దాడి చేసి గాయపరిచిన మండలంలోని తుంగపాడు గ్రామానికి చెందిన కొయ్యల నాగరాజు, నిడమనూరు మండలం రేగులగడ్డకు చెందిన తలకోట్ల మధును అరెస్ట్ చేసినట్టు తెలిపారు. పాత కక్షలు మనసులో పెట్టుకుని దాడి చేశారని, ఆ దాడిన అడ్డుకునేందుకు ప్రయత్నించిన షేక్ నజీర్‌పై కూడా దాడి చేశారని తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటగిరి మాట్లాడుతూ వినాయకుని ఊరేగింపులో ఎటువంటి కర్రలు, రాళ్లు, మారణాయుధాలు ప్రదర్శించినా, మారణాయుధాలు కలిగి ఉన్నా, ఊరేగింపులో డీజేలు పెట్టిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్గనైజర్లపై కూడా చట్టపరమైన చర్యలకు బాధ్యులు అవుతారని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలకు ఆధునిక వైద్యాన్ని చేర్చడమే లక్ష్యం

- ఏఓఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



గ్రామీణ ప్రాంతాలకు ఆధునిక వైద్యాన్ని చేర్చడమే లక్ష్యమని ఏ ఓఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శేఖర్‌రెడ్డి అన్నారు. చెవి, ముక్కు, గొంతు, వ్యాధుల చికిత్సలో అందుబాటులోకి వచ్చిన ఆధునిక పరికరాలు వాటిని ఉపయోగించి వైద్యం అందించడంలో మెలకువలను సుమారు 15 మంది ఈఎన్టీ వైద్య నిపుణులు సదస్సులో అవగాహన కల్పించారు. రెండు రోజుల రాష్ట్ర సదస్సులో ఏఓఐ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా శేఖర్‌రెడ్డిను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పుట్టుకతో చెవుడు మూగ ఉన్నవారికి కాం కేర్ ఇంప్లాంట్ ఆపరేషన్ చేయడానికి సుమారు పది లక్షలు ఖర్చు అవుతుందన్నారు. దీనిని ఆరోగ్య శ్రీ కింద చేర్చడం తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా శాస్త్ర చికిత్సలు చేస్తున్నారన్నారు. ఈ శాస్త్ర చికిత్సలు చేయడానికి ప్రత్యేక శిక్షణ అవసరమన్నారు. ఈ సదస్సులో ప్రత్యేక ప్రసారం సర్జికల్ వర్క్షాప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రిమోట్ ఏరియాలో మెరుగైన ఇఎన్టి వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఏఓఐ అసోసియేషన్ ముందుకు వెళుతుందనన్నారు. వైద్యరంగంలో అందుబాటులో వచ్చిన అన్ని రకాల వైద్య పరికరాలను ఒకే చోట చేర్చి వాటి పనితీరును అనుభవంలోకి తెచ్చిన నిర్వాహకులకు పీజీ విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన టెక్నాలజీతో వచ్చిన లాప్రోస్కోపిక్, వినికిడి యంత్రాలు, ఫిజియోథెరపీ సర్జికల్ టూల్స్ తదితర పరికరాలను సంబంధించి సుమారు 54 స్టాల్స్ లను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. డి ఎన్‌బి పీజీ విద్యార్థులు జూనియర్ వైద్యులకు స్టాల్స్ ఎంతోగానో ఆకట్టుకున్నాయని పలు వైద్యులు పేర్కొన్నారు.

ఎంపీ కోమటిరెడ్డిని కలిసిన దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్



భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి టీపీసీసీ స్క్రీనింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన సందర్భంగా ఆదివారం హైదరాబాదులోని కోమటిరెడ్డి నివాసంలో టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్ గోదు మలగడ్డ జలెం దర్‌రెడ్డి, నాయకులు ఎండీ.యూసుఫ్,పందిరి సతీష్ ఉన్నారు.

దళితులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

దళితులపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టడంతో పాటు దళితుల స్థలాలను ఆక్రమిస్తున్న వారిపై అధికారులు, ప్రజాప్రతినిధులు తగు చర్యలు తీసుకొని దళితులకు తగిన న్యాయం చేయాలని మాల మహానాడు జాతీయ వర్కింగ్ అధ్యక్షుడు ముండ్లగిరి కాంతయ్య కోరారు. ఆదివారం మిర్యాలగూడలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన బాధిత కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడారు. పట్టణంలోని సంతోష్ నగర్ కాలనీకి చెందిన శైలజకు ఇంటి స్థలాన్ని ఓ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ఆక్రమించు కోవడంతో, న్యాయం కోసం ఉన్నత అధికారులను కలిసినప్పటికీ ఫలితం లేకపోవడంతో కోర్టును ఆశ్రయించిందన్నారు. వారిపై కేసు నమోదయిందన్నారు. కోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ అధికారులు ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా నిర్మాణంలో ఉన్న ఇంటిని కూల్చివేయడం ఎంతవరకు సబబు అన్నారు. తక్షణమే తప్పుడు ధృవ పత్రాలతో అధికారులను పక్కదోవ పట్టించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వజ్రగిరి అంజయ్య, వంగూరు జయమ్మ, సుధీర్, వల్లంపట్ల రాములు, ప్రణవ్, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



వినాయక చవితి సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ, తాళ్లగడ్డలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఆదివారం ఎమ్మెల్యే భాస్కరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బాసాని గిరి, కౌన్సిలర్లు కుర్ర చైతన్య, బంటు రమేశ్, వార్డు అధ్యక్షులు యర్రబోతు సంజీవ రెడ్డి, నునే రవి కుమార్, షైక్ నాగుల్ బాబా, కంచరకుంట్ల నవీన్‌రెడ్డి, సైదులు, బంటు మణి కుమార్, ఖలీల్, హరీష్, సుదర్శన్, అల్లంపల్లి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని దామెర గ్రామానికి చెందిన నక్క కుమార్ కూతురు అనారోగ్యంతో హైదారాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదోడ్ల రవీందర్‌రెడ్డి ఆస్పత్రికి వెళ్లి చిన్నారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వైద్య ఖర్చులకోసం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.

ప్రజలను మోసగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ-గరిడేపల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసగిస్తుందని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి షేక్‌యాకుబ్ విమర్శించారు.ఆదివారం మండలపరిధిలోని కుతుషాపురం గ్రామంలో పార్టీ జనరల్ బాడీ సమావేశం ఆకుల అరవింద్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిధులు, నియమకాలు పేరుతో అధికారంలోకొచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు.9 సంవత్సరాలుగా రాష్ట్రంలో పేద ప్రజలకు ఒక్కొక్కరకి మూడున్నర ఎకరాలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు 3250 ఎకరాలు మాత్రమే పంచిందన్నారు. ఈ ప్రభుత్వం భూములు 22లక్షల ఎకరాలు భూమి ఉన్నదని 3 వేల మందికి భూమిని మాత్రమే పంచడం సరికాదన్నారు.1200 మంది వీరులు బలిదానాలతో వచ్చిన తెలంగాణ దొరలు, భూస్వాముల కంబంధహస్తాల్లో ఉందన్నారు.ఇంకా 31లక్షల మంది పేదలకు ఇండ్లు లేవని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం భూములు పంచాలని, గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆకుల అరవింద్,పెదపూలు వెంకటేశం, ఆకుల శ్రీను, చలిగంటి లింగయ్య, సట్టా నర్సయ్య రామయ్య, ధోరణి మిస్, యాకూబ్, పాల్గొన్నారు.

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచి ఆరోగ్యంగా ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ అన్నారు.స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని పలు వార్డులలో పిచ్చి మొక్కలను తొలగించి, వీధులలో చెత్తను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వార్డు నందు ప్లాస్టిక్ ఏరి వేయడంతో పాటు చెత్తను కూడా తడి,పొడి చెత్తగా వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలన్నారు.అందరూ ఏకమై ముందుకొచ్చి చెత్త రహిత, నిషేధిత ప్లాస్టిక్ రహిత పట్టణంగా అభివృద్ధి చేయాలని, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ దండు శ్రీనివాస్, కౌన్సిలర్లు, మున్సిపల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి పోషణబోయినహుస్సేన్ కోరారు.ఆదివారం మండల పరిధిలోని అమరవరం సబ్‌స్టేషన్ వద్ద ఆదివారం దర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్‌ని అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం సాగర్ ఎడమకాలువ కింద నీళ్లు రాక బోర్ల బావుల ద్వారా కొద్దో, గొప్పో సాగు చేసుకున్న రైతులు కరెంటు సక్రమంగా రాక కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియక రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. విద్యుత్ లోవోల్టేజీ వల్ల మోటార్లు, స్టార్టర్లు కాలిపోతున్నాయని వాపోతున్నారు.నాణ్యమైన విద్యుత్ రాకపోవటం వల్ల మోటార్లు, స్టార్టర్లు కాలిపోతున్నాయని రన్ చేయడానికి 15 నుంచి రూ.20 వేలు ఖర్చు వస్తుందన్నారు.ఎకరం రెండు ఎకరాలు ఉన్న రైతు పెట్టుబడులు అధికమవుతున్నాయని, పెట్టిన పెట్టుబడి రాకపోగా రూ.10 వేల నుండి రూ.15 వేల నష్టం వాటిల్లుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తంగెళ్ల వెంకటచంద్ర, నూకల లక్ష్మీనర్సింహ, రైతు సంఘం నాయకులు మాడూరి నర్సింహాచారి, కట్ట కృష్ణారావు, పారుపల్లి శ్రీనివాసరావు, బోరుబావుల కింద రైతులు, తంగిళ్ళ గోపరాజు, షేక్‌సైదా, కర్నాటి సత్యనారాయణరెడ్డి, కొప్పులశంభిరెడ్డి, చాకమూరికృష్ణమూర్తి, కదిర సత్యనారాయణరెడ్డి, బుద్ధి బాల సైదులు, జిట్టబోయిన అరవింద, తేనె బాలసైదులు, మైలబోయిన వీరబాబు, తేనె నర్సింహారావు పాల్గొన్నారు.



నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళిత బంధు, బీసీ బంధు, పింఛన్లు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి,డబల్ బెడ్ రూమ్ పథకాలను బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 25న సూర్యాపేట కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకట్‌రెడ్డి కోరారు.ఆదివారం మండలపరిధిలోని నెమ్మికల్ గ్రామంలో నిర్వహించిన పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు మొత్తం బిఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చుకునే విధానాన్ని మార్చుకొని అర్హులైన పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.అర్హులైన పేదలకు దక్కాల్సిన సంక్షేమ పథకాలను దొడ్డి దారిన బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇచ్చే హక్కు ఎవరు కల్పించాలని ప్రశ్నించారు. పార్టీ నాయకులు కొల్లు వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ చక్రయ్య, గంపల ఎల్లయ్య,నాయకులు కోతి లక్ష్మారెడ్డి, గోలి భాగ్యమ్మ, రేణిగుంట రవి, ఎడ్ల నవనీత, రేణిగుంట్ల పర్వతాలు, గంపల ధనమ్మ, గరిగంటి భిక్షమమ్మ, చింతపల్లి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

విఘ్నాలను తొలగించే ఆదిదేవుడు వినాయకుడు

- **బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు**

నవతెలంగాణ-తుంగతుర్తి

విఘ్నాలను తొలగించే ఆదిదేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు అన్నారు.ఆదివారం మండలకేంద్రంలోని శారదానగర్ లో గణపతి ఉత్సవాలలో భాగంగా ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్,గొట్టిపర్తి ఎంపీటీసీ కేతిరెడ్డి లతా విజయ్‌కుమార్‌రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, ,ఎల్లబోయిన భిక్షం, కమిటీసభ్యులు నాగరాజు, అనిల్, నాగయ్య,దశరథ, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: తిరుమలగిరి మండలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్‌నగర్‌లో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు లయన్ మందడి పద్మారెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు.కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని పేదల ఆకలి తీర్చడంలో దాతలు ముందుకు రావాలని, తోచిన సహాయం చేసి పేదల కడుపులు నింపాలన్నారు.పేదలకు సహాయం చేయడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి సురేష్‌కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అనంతగిరి :అన్నదానం మహాదానమని, గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం భక్తి పర్వశానికి నిదర్శనమని డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ అన్నారు. అనంతగిరి మండల కేంద్రంలో గణేష్ యూత్ బీసీ కాలనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన యూత్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు, కొమెర శ్రీకాంత్, రాము, సాయి,బాబు, నాగరాజు, గోపి, నరేష్,శ్రీను,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో..



తిరుమలగిరిలో..

ఫెడరల్‌కు విఘాతం కలిగించే..

న్యూ ఎడ్యుకేషనల్ పాలసీని వ్యతిరేకిస్తున్నాం

- **టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య**

నవతెలంగాణ-కోదాడరూరల్

ఫెడరల్‌కు విగాతం కలిగించే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని టీఎస్‌యూటీఎఫ్ వ్యతిరేకిస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య అన్నారు.ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మచ్చ రామకృష్ణ సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తి ప్రయివేట్ పరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విద్యా విధానాన్ని తెస్తున్నాయని విమర్శించారు. ప్రపంచ బ్యాంకు షరతులతో అన్ని ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ పద్ధతుల్లో నియామకాలను చేస్తున్నారన్నారు .రాష్ట్రంలో 22 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉండగా కేవలం 5086 పోస్టులకు మాత్రమే ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. గడిచిన 10 ఏండ్ల కాలంలో ప్రభుత్వం ఒకసారి మాత్రమే డీఎస్సీ నిర్వహించి 8000 పోస్టులను మాత్రమే భర్తీ చేసిందన్నారు.ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసి నాలుగు లక్షల మంది ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు ప్రైవేట్ పెన్షన్ సంస్కరణలతో పాత పెన్షన్ విధానం 2004 నుండి రద్దుచేసి సిపిఎస్ విధానాన్ని అమలు చేస్తూ ఉద్యోగుల హక్కు పెన్షన్ విధానాన్ని కాల రాస్తుందన్నారు.సీపీఎస్ రద్దు కోసం టీఎస్‌యూటీఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు.ప్రభుత్వ విధానాలతోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు యుటిఎఫ్ ఐక్య ఉద్యమాలు చేస్తుందన్నారు. సంక్షేమ నిధి ప్రారంభించిన అనతి కాలంలోనే 6000 మంది ఉపాధ్యాయులు సభ్యులుగా చేరారన్నారు.ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు ఆటంకం లేకుండా కొనసాగేందుకు టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తుందన్నారు.పదోన్నతులకు ఉన్న అడ్డంకులు ప్రభుత్వం తొలగించి ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అనంతరం మచ్చ రామకృష్ణ కుటుంబానికి కుటుంబ సంక్షేమ నిధి నుండి ఆరు లక్షల రూపాయల చెక్కును అందజేశారు.అనంతరం ఎఫ్‌డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు ,టీఎస్ యుటిఎఫ్ ప్రభుత్వ విద్యారంగా రక్షణకు చేస్తున్న కృషి సామాజిక స్పృహలో భాగంగా కరోనా సమయంలో తుఫాను వంటి విపత్తుల సమయంలో



ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చేసిన సేవా కార్యక్రమాలు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చేస్తున్న పోరాటాలను, కుటుంబ సంక్షేమనిధి అమలు చేస్తున్న తీరును ఉపాధ్యాయులకు వివరించారు.మచ్చ రామకృష్ణ మృతి పట్ల సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు టీఎస్‌యూటీఎఫ్ పక్షాన అండగా ఉంటామన్నారు .జిల్లా కార్యదర్శి ఎం నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్ రాములు, ఎఫ్‌డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఎం.రాజశేఖర్‌రెడ్డి ,ఎఫ్‌డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి జి.నాగమణి, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్‌కుమార్, పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేపి.మంగ, జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనివాస్‌రెడ్డి,పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొండయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహేష్, మండల విద్యాధికారి సలీం షరీఫ్, జిల్లా కోశాధికారి వెంకటయ్య, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు యాకయ్య ,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జనార్ధన్, లక్ష్మీనారాయణ, నడిగూడెం టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షులు మోతిలాల్ ప్రధాన కార్యదర్శి బాబు,క్రాంతికుమార్, మచ్చ రామకృష్ణ కుటుంబ సభ్యులు సంఘం వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాల్‌భవన్ తెలంగాణలోనే మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలి

- **మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ**

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాకేంద్రంలోని బాల్ భవన్ తెలంగాణ లోనే మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్‌పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు.ఆదివారం



స్థానిక బాల్ భవన్ నూతన భవన నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడారు.గతంలో బాలకేంద్రాన్ని బాల్ భవన్‌గా అప్‌గ్రేడ్ చేస్తానని, విశాల భవనం నిర్మిస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి వేసవి శిక్షణా శిబిరం ప్రారంభోత్సవంలో మాట ఇచ్చిన విషయం తెలిసిందేనని గుర్తు చేశారు.అభివృద్ధిలో భాగంగా ముందుగా మాట ఇచ్చిన ప్రకారం బాల్‌భవన్‌గా అప్‌గ్రేడ్ చేశారని, నేడు భవన నిర్మాణానికి రూ.50 లక్షల నిధులు మంజూరు చేశారని తెలిపారు.లలిత కళలు శిక్షణ పిల్లలకు చదువుతో పాటు ముఖ్యమైన విద్య అని పేర్కొన్నారు. బాల్‌భవన్ అభివృద్ధి అనేది పిల్లల పట్ల మంత్రికి ప్రేమబాధ్యతను తెలియజేస్తుందన్నారు.డీఈఓ అశోక్ మాట్లాడుతూ బాల్‌భవన్ తెలంగాణలోనే మంచిపేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలన్నారు.అనంతరం స్టూడెంట్స్ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్,సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణారెడ్డి, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, జనార్ధన్, అభివృద్ధి కమిటీ సభ్యులు హమీద్‌ఖాన్,ఆలూరి విక్టర్,పేరెంట్స్ కమిటీ ఉపాధ్యక్షురాలు వెన్న కవిత శ్రీనివాస్‌రెడ్డి,విజయభాను కళా సమితి అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్యగౌడ్,నాటక రంగం కళాకారులు, జిల్లా డ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారు వీరునాయుడు,డ్యాన్స్ మాస్టర్లు జ్ఞాన సరస్వతి సంగీత ట్రూప్ అధ్యక్షుడు బుర్రి వెంకటేశ్వర్లు,పాటల కళాకారులు, బాల్‌భవన్ సిబ్బంది, స్టూడెంట్స్,పేరెంట్స్ పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- **మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ**

నవతెలంగాణ-కోదాడరూరల్

వినాయక నిమజ్జనానికి పురపాలక సంఘ పాలకవర్గం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అన్నారు.ఆదివారం పట్టణంలోని పెద్ద చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాట్లను ఆర్డిఓ సూర్యనారాయణ నియోజకర్గ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.పిల్లలు నీళ్లలోకి వెళ్లి ప్రమాదాలకు గురి కాకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. విగ్రహాల నిమజ్జనానికి క్రేన్ ఏర్పాట్లు అన్ని వేళా ల అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.మున్సిపల్ అధికారులు, సిబ్బంది నిమజ్జనం పూర్తయ్యే వరకు అందుబాటులో ఉండాలన్నారు. నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, సీఐ రాము, పీస్ కమిటీ సభ్యులు కనగాల నారాయణ, వంగవీటి శ్రీనివాసరావు,వంగవీటి రామారావు,



పైడిమర్రి సత్యబాబు,నూనె సులోచన ,అంబటి కర్ర శ్రీనివాస్, ధనమూర్తి, దొంగరిబాబు, గౌస్‌బాబా, తదితరులు పాల్గొన్నారు.

మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 29న తుంగతుర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వస్తున్న మంత్రులు హరీష్‌రావు, జగదీశ్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకేపల్లిరఘునందన్‌రెడ్డి కోరారు.ఆదివారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో ఎంపీపీ స్నేహలత, జెడ్పీటీసీ అంజలి రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని ప్రవంతి సతీష్‌కుమార్, పీఏసీఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్,మున్సిపల్ కౌన్సిలర్లు,వార్డు అధ్యక్షులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పీఏసీఎస్ డైరెక్టర్లు,అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మద్దిరాల: ఈ నెల 29 న నియోజక కేంద్రమైన తుంగతుర్తిలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్ఏ రజాక్ కోరారు.ఆదివారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో వైస్‌ఎంపీపీ శ్రీరాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ రవీందర్ రావు,మండల నాయకులు పాల్గొన్నారు.



నాగారంలో...

నాగారం : తుంగతుర్తి నియోజకవర్గకేంద్రంలో ఈనెల 29న జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కోరారు.ఆదివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.తుంగతుర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వంద పడకల ఆస్పత్రిగా తీర్చిదిద్దుతున్న తరుణంలో ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరై శంకుస్థాపన చేస్తారన్నారు.ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు వదిన రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేశగాని అంజయ్య, ఎర్ర యాదగిరి, చిల్లరచంద్రమౌళి, దోమల బాలమల్లు,తరాల ఆంజనేయులు, కన్నెబోయిన మల్లేష్,ఈదుల కిరణ్,ఈరేటి అంజిపాల్గొన్నారు.



మద్దిరాలలో..





ఆకలితో ఉన్న వారి కడుపు నింపినప్పుడే మానసికతృప్తి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఆకలితో ఉన్న వారి కడుపు నింపినప్పుడే మానసిక తృప్తి లభిస్తుందని శ్రీరామ్‌నగర్ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, అన్నదాన దాతలు అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీరామ్ నగర్ 32 వ వర్డ్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ భక్తిమార్గాన్ని అలవర్చుకోవాలన్నారు.అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదన్నారు.సూర్యాపేట ప్రజలు విఘ్నేశ్వరుని చల్లనిచూపుతో సుఖసంతోషాలతో ఉండాలని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గుండగాని సుధాకర్, మోదిని నాగేశ్వర్‌రావు, దుగ్యాల నాగేశ్వర్‌రావు, డీఈ రామకృష్ణ, టి. వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సురేష్, సతీష్, సురేందర్, లక్ష్మణ్, రామారావు, రమేష్‌రెడ్డి, అశోక్, శేఖర్, వీరబ్రహ్మం, మహేష్, వంశీ, నాని తదితరులు పాల్గొన్నారు.



మెగా డీఎస్సీని విడుదల చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా చెప్పిన విధంగా మెగా డీఎస్సీని వెంటనే విడుదల చేయాలని నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ మేళా వెంకటేష్ కోరారు.ఆదివారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.సీఎం కేసీఆర్ మాట తప్పినట్టయితే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐదు లక్షల 55 వేల మంది నిరుద్యోగులు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లనే ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అవుతున్నాయన్నారు.ప్రైవేట్ పాఠశాలలు బలోపేతం అవుతున్నాయని తెలిపారు.బడ్జెట్‌లో విద్యకు తక్కువ నిధులు కేటాయించడం విద్యాశాఖలో ఉన్న ఖాళీలను నింపకపోవడం, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకపోవడం ,రేషనలైజేషన్ పేరుతో స్కూళ్లను మూసి వేయడం వల్ల ప్రభుత్వ పాఠశాలలు బలహీనమవుతున్నాయన్నారు.గ్రూప్-2, గ్రూప్-3, డీఏఓ హాస్టల్ వార్డెన్స్ ఉద్యోగాల భర్తీ నవంబర్ నెలలో కాకుండా నవంబర్, డిసెంబర్ నెలలో నిర్వహించాలన్నారు.ఒకే నెలలో నిర్వహించడం వల్ల నిరుద్యోగులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.ఈ సమావేశంలో బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాస్,నాయకులు బొడ్డు గోవిందరావు, పి.కోటేశ్వర్‌రావు, సీహెచ్.నర్సింహారావు, ముషం సత్యనారాయణ, డి.రామరాజు,తదితరులు పాల్గొన్నారు.

బీసీ,దళితబంధులో జరిగిన అక్రమాలను అరికట్టాలి

నవతెలంగాణ-నూతనకల్

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అయినా గృహలక్ష్మి, బీసీ, దళిత బంధువులు జరిగిన అక్రమాలను ఆరికట్టి అందరికీ సంక్షేమ పథకాలు చేకూర్చాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు డిమాండ్ చేశారు ఆదివారం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మోకాళ్ళ పై నిలుచుని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని గ్రామాలలో గృహలక్ష్మి, బీసీ, దళిత బంధువులలో కమీషన్లకు కక్కుర్తి పడి అధికార పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడ్డారన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాపా రవికుమార్, మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి,మండల ప్రధానకార్యదర్శులు బోల్కకుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ మాతంగి వెంకన్న, కొమ్ము పరమేష్, భూతం సాగర్, వెంకటమల్లు, ఇరుగు నాగయ్య, వెంకటేశ్వర్లు. లింగాల గోపి పాల్గొన్నారు.



ప్రభుత్వ సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-చింతలపాలెం

రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా బీఆర్ఎస్ నాయకులు పనిచేయాలని నక్కాగూడెం ఎంపీటీసీ, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు చింతరెడ్డి సైదిరెడ్డి, మండల అధ్యక్షులు మధిర సత్యనారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు. మండల యువజన విభాగ సమావేశం మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల నర్సింహారెడ్డి అధ్యక్షతన ఆ పార్టీ మండల యువజన విభాగం సమావేశం నిర్వహించారు.శానంపూడి సైదిరెడ్డి ని మరలా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని గ్రామాల యువజన విభాగం వారియర్స్‌కు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్తమద్ది వెంకట్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ రంగాచారి, వైస్‌ఎంపీపీ పోల్నేడి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మతిన్, చింతలపాలెంఎంపీటీసీ మహాత్యం, యూత్ ప్రధాన కార్యదర్శి ఉదయ్‌కుమార్, అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, మండల నాయకులు మై బెల్లి, వీరంరెడ్డి సంజీవరెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు గులాం హుస్సేన్, మండలంలోని అన్ని గ్రామాల యువజన విభాగ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి 3
సోమవారం | సెప్టెంబర్ 25, 2023 | www.navatelangana.com

బతుకమ్మ ఆడుతూ.. అంగన్వాడీల నిరసన

నవతెలంగాణ-బీబీనగర్

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. సమ్మె శిబిరాన్ని గాడి శ్రీనివాస్ సందర్శించి మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి వీడాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ చెల్లించాలని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని ఈ ఎస్ ఐ ,పి ఎఫ్, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, శారద ,శివ లీల ,జ్యోతిలక్ష్మి, కనకదుర్గ ,పద్మ ,అరుణ, రహమున్నీసా, సంతోష ,రాధిక, శ్యామల, రాజ్యలక్ష్మి ,సునీత, రేణుక పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పురపాలక సంఘంలోని 3,4,5,6,7,12 వార్డులలో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టన అధ్యక్షుడు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, వైస్ చైర్మన్, మొరిగాడి మాధవి వెంకటేష్, కౌన్సిలర్లు బేతి రాములు, రాయపురం నరసింహులు, జిల్లా గ్రంధాలయం డైరెక్టర్ ఆడెపు. బాలస్వామి, మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ సీసా. రాజేష్, టౌన్ జనరల్ సెక్రెటరీ, మార్కెట్ డైరెక్టర్, కుండే సంపత్, వైస్ ప్రెసిడెంట్ బింగి. రవి, సీసా. సత్తయ్య, బాలయ్య మహేష్, కృష్ణ, కోటగిరి ఆంజనేయులు, వస్పరి రవి పాల్గొన్నారు.

'అవకాశవాదంతో బీజేపీకి లొంగిపోయిన కేసీఆర్'

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య

నవతెలంగాణ-భువనగిరి

అవకాశవాదమతో బీజేపీ కి కేసీఆర్ లొంగిపోయ్యరని సిపిఎం రాష్ట్ర నాయకులు పి సోమయ్య తెలిపారు. ఆదివారం స్థానిక భువనగిరి పట్టణంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో సిపిఎం భువనగిరి పట్టణ రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభిస్తూ మాట్లాడారు. సిపిఎం విశిష్టత-పార్టీ చరిత్ర నిర్మాణం పై పట్టణంలోని పార్టీ సభ్యులకు సిపిఎం రాష్ట్ర నాయకులు పి సోమయ్య గారు క్లాసులను బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవకాశవాదంతో బిజెపికి లొంగిపోయిన కేసీఆర్ మునుగోడు ఎన్నికల్లో రాజకీయ అవసరాల కోసం వామపక్షాల సహకారం తీసుకొని ఎన్నికల్లో గెలుపొందారన్నారు. నికరమైన వామపక్షాల బంధాన్ని త్రోసిపుచ్చి అవకాశవాదంతో తమ కూతురు లిక్కర్ కేసు



నుండి బయటపడడానికి బిజెపితో కుమ్మక్కై తన రెండు నాలుకల ధోరణి బయట పెట్టుకున్నాడని ఎద్దేవా చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి ప్రజలను మోసగించిందని భారత దేశసంపదని ఆదాని, అంబానీ లాంటి కార్పోరేట్ శక్తులకు ధారా దత్తం చేస్తుందని, 9 సంవత్సరాల బిజెపి ప్రభుత్వ హయాంలో , అవినీతి తాండవిస్తున్నాయన్నారు. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వేలు, గనులు, విమానాశ్రయాలు జాతీయ రహదారులు, లాభాలు వచ్చే ఎల్ఐసి లాంటి అనేక సంస్థలను ప్రైవేటు కార్పోరేట్ శక్తుల కబంధహస్తాలలో చిక్కుకుపోయాయని తన సహచరులైన ఆదాని, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నాడన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు .కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి తమ అన్యాయులకు ప్రభుత్వ సొమ్మును కట్టబెడుతున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీలు 14 రోజులుగా తమ డిమాండ్ల సాధన కోసం పోరాడుతున్న పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని పేర్కొన్నారు. విద్యా, వైద్యం, కార్పొరేటీకరణ వల్ల సామాన్యులకు వాయిద్యం నోచుకోవడం లేదని విష జ్వరాల బారిన పడే పేదలు అల్లాడుతున్నారని ప్రజలకు వైద్యం అందించడంలో కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు ఘోరంగా విఫలమైనాయని సత్వరమే వైద్య సేవలు చేపట్టి డెంగ్యు మలేరియా బారిన పడుతున్న ప్రజలను వైద్య సేవలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తొలుత పార్టీ పతాకాన్ని పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ఆవిష్కరించి,ఈ రాజకీయ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,గంధ మల్ల మాతయ్య, వనం రాజు,బర్ల వెంకటేష్, బందెల ఎల్లయ్య, పర్వతి బాలకృష్ణ, బండి రవి, దండుగిరి, దండు యాదగిరి, కల్లూరి నాగమణి, బొడ భాగ్య, కొత్త లలిత, కోలుపుల కృష్ణ,, గీస అంజయ్య, దిడ్డికాడి మైసయ్య, దండు స్వరూప, మాయ రాణి, వడ్డెబోయిన స్వప్న, జయమ్మ పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కేవీ జయమ్మకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరు టౌన్



యాదాద్రి భువనగిరి జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో శ్రీ రామకృష్ణ విద్యాలయం ఉపాధ్యాయిని మడుపు జయమ్మను జిల్లా విద్యా శాఖాధికారి కె. నారాయణ రెడ్డి, జిల్లా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, శేఖర్ రావు, కార్యదర్శి, ఎస్. మధుసూదన్, గౌరవ అధ్యక్షులు, ఎస్. శ్రీనివాస్ రెడ్డి, శాలువా పూలమాలలతో సత్కరించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని భువనగిరి సమీపములోని దీప్తి హెూటల్ బాంకెట్ హాల్లో ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ట్రస్మా జిల్లా అధ్యక్షులు ఈ. అచ్చయ్య అధ్యక్షత వహించగా, జిల్లా విద్యా శాఖాధికారి కె. నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ట్రస్మా జిల్లా గౌరవ అధ్యక్షులు, బండిరాజుల శంకర్, ప్రధాన కార్యదర్శి, కృష్ణంరాజు, కోశాధికారి, జయలక్ష్మి అకడమిక్ కోఆర్డినేటర్, తరిగొప్పుల. రమేశ్, పాఠశాల ఆచార్యుల బృందంతో పాటు పలువురు ప్రముఖులు అభినందించారు. తనను ఉత్తమ ఉపాధ్యాయినిగా గుర్తించినందులకు పాఠశాల యాజామాన్యనికి, అభినందించిన ప్రతి ఒక్కరికి జయమ్మ ధన్యవాదాలు తెలిపారు.

కారు ఢీకొన్న వ్యక్తి మృతి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

శనివారం కారు ఢీకొని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి ఆదివారం మృతి చెందారు. మృతుని బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన కర్ణ కంటి రవీందర్ (50), శనివారం సాయంత్రం పగిడిపల్లి హనుమాన్ దేవాలయం వద్ద రోడ్డు దాటుతుండగా భువనగిరి నుంచి హైదరాబాదుకు వెళ్తున్న ఓ కారు అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. వెంటనే అతని 108 సహాయంతో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ఉప్పల్లో ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పగా అర్ధరాత్రి చికిత్స పొందుతూ మరణించాడు. మృతుని కుమారుడు రాకేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

టీఎస్‌పీఎస్సీ ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణం

- గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దుపట్ల స్పందించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

గ్రూప్ -1 ప్రిలిమ్స్ రద్దుకు టీఎస్‌పీఎస్సీ, ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని, తక్షణమే సమర్ధవంతమైన బోర్డు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ ను హైకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో జరిగిన నష్టానికి ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. వివిధ కేటగిరి పరీక్ష పేపర్లు లీకు కావడం, వాటి వెనకాల సిబ్బంది పాత్ర ఉండడంతో టీఎస్‌పీఎస్సీ అప్రతిష్టను మూటగట్టుకుందని విమర్శించారు. ఇది జరిగిన తర్వాత అయినా రాష్ట్ర ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోలేదని తెలిపారు. నిర్వహణ లోపాలు కొనసాగడంతో హైకోర్టు ఈ తీర్పు వెలువరించిందని పేర్కొన్నారు. లక్షల మంది అభ్యర్థులు సమయంతో పాటు ఆర్థికంగా చాలా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. వారిని ప్రభుత్వాన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



రాష్ట్ర ప్రభుత్వం బోర్డును సరిదిద్దే ప్రయత్నం చేయకుండా సమర్థించే ధోరణి కూడా ఇందుకు దోహద పడిందని తెలిపారు. వరుస ఘటనలతో ప్రస్తుత బోర్డు పరీక్షల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించలేదని తేలిపోయిందని పేర్కొన్నారు. తక్షణమే దీని స్థానంలో సమర్థవంతమైన బోర్డును ఏర్పాటు చేసి నిరుద్యోగులు యువత విశ్వాసం పొందే విధంగా పారదర్శకంగా బోర్డు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

భువనగిరి రైల్వే బ్రిడ్జిపై రోడ్డుకు మరమ్మతు చేపట్టాలి

- వైసీపీ (తెలంగాణ) జిల్లా అధ్యక్షులు అతహర్

నవతెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరి జిల్లా కేంద్రం లోని రైల్వే బ్రిడ్జ్ పై ఏర్పడిన పెద్ద గుంతలకు మరమ్మత్తు చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అతహర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అతహర్ మాట్లాడుతూ భువనగిరి నుండి జగదేవపూర్ కు వెళ్లే దారిలో కల రైల్వే ట్రాక్ పై ఉన్న ఫ్లైఓవర్ పై నుండి పెద్ద పెద్ద వాహనాలు వెళ్తుండడం అందరికీ తెలిసిన విషయమే అని బ్రిడ్జ్ పై నాణ్యత లేని రోడ్ వేయడం వలన మాటి మాటికీ గుంతలు ఏర్పడడం దారుణం అని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జ్ కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా రోడ్డు నిర్మాణం చేశారని ఆరోపించారు. కాంట్రాక్టర్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే బ్రిడ్జ్ పై రోడ్డు కు మరమ్మత్తులు చేసి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.

పరామర్శ

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని మైలారం గ్రామంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బుడుమ వెంకటేష్ అమ్మ బుడుమ లక్ష్మమ్మ మరణించగా ఆదివారం వారి కుటుంబాన్ని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుశంగల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ బాల నరసింహ,వైస్ చైర్మన్ కొండల్ రెడ్డి, సర్పంచ్ గణేష్, వివిధ గ్రామాల సర్పంచులు అంత్యక్రియలో పాల్గొన్నారు.

పల్లె పులకరించేలా ప్రకృతివనాలు

నవతెలంగాణ-రాజాపేట

నాడు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి విలేజ్ పార్క్ ,పల్లె ప్రకృతి వనాలు నేడు మంచి ఫలితాలని ఇస్తున్నాయని మండల ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షులు రఘునాథపురం ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్ తెలిపారు...గ్రామంలోని వార్డ్ మెంబర్లు మరియు గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ పల్లె ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం, స్వచ్ఛమైన గాలి అందించుటలో భాగంగా తెలంగాణ మొత్తంలో ప్రతి గ్రామంలో మొక్కలను నాటి, పచ్చదనం కనిపించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించిందని, తెలంగాణ ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చెట్టును నాటి పల్లె ప్రకృతి వనాన్ని ప్రారంభించారని, అప్పుడు నాటిన చెట్లు నేడు ఏపుగా పెరిగి, పూలు మరియు పండ్లను అందిస్తూ.. ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పరచిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు పల్లె సంతోష్ గౌడ్, మహేందర్, రాజు, నరేందర్ పాల్గొన్నారు.

చంద్రబాబు విడుదల కోరుతూ పోస్ట్ కార్డు ఉద్యమం

నవతెలంగాణ-ఆలేరుటౌను

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు అరెస్టు, రిమాండ్‌ను నిరసిస్తూ తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీజేపీ, బీఆర్ఎస్ కాంగ్రెస్‌లు వెంటనే అధికారికంగా ఖండించాలని, ఆలేరు నియోజకవర్గం కోఆర్డినేటర్ రేగు. బాల నర్సయ్య డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణ కేంద్రంలో భరత్ నగర్ లో విగ్నేశ్వర స్వామికి, నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యంగా ఉండాలని త్వరగా విడుదల కావాలని పూజలు నిర్వహించి అనంతరం పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ శాఖ అధ్యక్షులు రాచర్ల. నరసింహులు, తెలుగుదేశం పార్టీ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగ. సంతోష్, యాదగిరిగుట్ట పట్టణ శాఖ అధ్యక్షులు చిత్ర శ్రీనివాస్ గౌడ్, మోటకొండూరు మండల పార్టీ ప్రెసిడెంట్ అనంత నరసింహారెడ్డి , గడ్డం. అంజయ్య ,సత్యనారాయణ చారి, గుండాల మండల పార్టీ నాయకులు పొలాసు వెంకన్న, బాబురావు, రాజపేట మండల పార్టీ కన్వీనర్మీ.లం శ్రీనివాస్ రెడ్డి, వడ్డే.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం: నారా చంద్రబాబు నాయుడుని వెంటనే విడుదల చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జడ్పిటిసిల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ జెడ్పిటిసి సభ్యులు చీర్ల రాజేశ్వర్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్లతో మాట్లాడారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని ఎదుల్ల గూడెంకు చెందిన మునుకుంట్ల బాల్ శెట్టి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుటుంబానికి కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి పంజాల రామాంజనేయులుగౌడ్ సౌజన్యంతో రూ.10 వేలను ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గూడూరు వెంకటరెడ్డి, గూడూరు యాదిరెడ్డి, కాసుల బాలయ్య గౌడ్, మునుకుంట్ల భార్గవి పాండు, కొలను ధనమ్మ ప్రతాప్ రెడ్డి,గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర అశోక్ రెడ్డి,ఏనుగు మధుసూదన్ రెడ్డి, గూడూరు మహేందర్ రెడ్డి, మామిడి నరసింహారెడ్డి, గునగంటి నరేష్ పాల్గొన్నారు.

ముక్తార్‌పాషా 3వ వర్ధంతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో ఆదివారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ముక్తార్ పాష 3 వ, వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఇఫ్ట్ జిల్లా కార్యదర్శి ధారా.భాస్కర్ మాట్లాడుతూ కామ్రేడ్ పాషాన్న ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల ఏజెన్సీలో ప్రతిఘటన పోరాట పంథాను సజీవంగా నిర్మించడంలో ముఖ్య భూమిక పోషించారన్నారు. ప్రజాక్షేత్రంలో దృఢంగా నిలబడిన విప్లవ కమ్యూనిస్టు నాయకుడిగా నిలదొక్కుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల. బిక్షపతి ,అఖిల భారత రైతు కూలీ సంఘం యాదాద్రి జిల్లా కార్యదర్శి కళ్లెపు. అడవయ్య, అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు, మాలోతు. మోతిలాల్ , ఐఎఫ్టియు డివిజన్ కార్యదర్శి, భూసే. శ్రీశైలం, సహాయ కార్యదర్శి పంజాల.మురళి,పి వై ఎల్ యాదాద్రి జిల్లా కార్యదర్శి ఎలగందుల. సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతాం

తుర్కపల్లి :మండల కేంద్రంలో మిషన్ భగీరథ కార్మికుల మండల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం హాజరై మాట్లాడుతూ..మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,ఇతర సమస్యలు పరిష్కరించాలని లేని యెడల సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఇప్పటికే మిషన్ భగీరథ అధికారులకు,కలెక్టర్ అనేక సార్లు విన్నవించమని కనీస చలనం లేదని అందుకే సమ్మె బాట పట్ట బోతున్నమని తెలియజేశారు.నేటికి పాత పద్దతిలో ప్రాజెక్ట్ లలో పనిచేసే జిఓ 45 ద్వారా ప్రస్తుతం వేతనాలు కేవలం 10 వేల లోపు మాత్రమే ఇస్తున్నారని కానీ జిఓ నెం 60 ప్రకారం స్కిల్డ్ వర్కర్స్ కి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాత్రి వేళలో విధులు నిర్వహిస్తూ అనాజిపురం , బొమ్మలరామారంలలో పాము కాటుకు గురై చావు అంచుదాక వెళ్ళి వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, రైతు సంఘం జిల్లా నాయకులు కొ క్కొండ లింగయ్య, వ్యవ సాయ కార్మిక సంఘం మండల కమిటీ అధ్యక్షులు తలారి మాతయ్య, సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం, తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్‌జిల్లా అధ్యక్షులు చిరుమల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం, యాదగిరిగుట్ట, బొమ్మలరామారం,బీబీనగర్, తుర్కపల్లి మండలాల అధ్యక్షులు చంద్రమౌళి, మహేష్, జంగయ్య, బండారి శ్రీను, జే బాబు బానోత్ భాస్కర్ శ్రీకాంత్ రాజు కోట భాస్కర్ రవి కిరణ్తదితరులు పాల్గొన్నారు.



పల్లెలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం గొప్ప విషయం

- లోక్‌సత్తా అధినేత డాక్టర్ జయ ప్రకాష్‌నారాయణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

పల్లెలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం చాలా గొప్ప విషయమని లోక్ సత్తా అధినేత డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ అన్నారు. ఆదివారం భువనగిరి పట్టణంలోని స్థానిక ఎస్ ఎల్ ఎన్ ఎస్ (గ్రీన్ ల్యాండ్) ఫంక్షన్‌హాల్‌లో చావా ఫౌండేషన్ అధినేత డాక్టర్ రాజకుమార్ దంపతులు జిల్లా వ్యాప్తంగా పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా నేటికి 100వ ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం సందర్భంగా అభినందన సభ నిర్వహించారు.ముందుగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు. తక్కువ ఖర్చు తో ఎక్కువ మందికి వైద్యం చేయవచ్చన్నారు.దేశంలో వైద్య రంగానికి 1.2 శాతం మాత్రమే ఖర్చు చేస్తున్నారన్నారు.భివృద్ధి చెందిన దేశాల్లో 10 ఖర్చు చేస్తున్నారని తెలిపారు.రాజకీయం అనేది మన బతుకు పోరాటం అని, తాత్కాలిక తాయిలాలకు ప్రజలు అలవాటు పడి, వారికి ఏమి కావాలో తెలుకో లేకపోతున్నారన్నారు.గతంలో గుండె వ్యాధికి వైద్యం అమెరికాలో చేసే వారని, ప్రస్తుతం మన హైదరాబాద్‌లోనే నెలకు రెండు వందల అపరేషన్ లు చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగానికి అధిక నిధులు కేటాయిస్తే టెక్నాలజీ వైద్య రంగములో అద్భుతాలు సాధించవచ్చున్నారు. శ్రీఆర్ కె హాస్పిటల్ అధినేత డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ తాను వంద క్యాంప్‌లు చేయడానికి సహకరించిన వైద్య సిబ్బంది,ఫ్యామిలీ మెంబెర్స్ కి కృతజ్ఞతలు తెలిపారు. చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య సేవలతో పాటుగా లీగల్ ఒపీనియన్ అందిస్తున్నట్లు తెలిపారు. చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్స్,పెన్నులు, పెన్సిళ్లు, నీళ్ల తాగడానికి బోరుబావి తవించినట్లు తెలిపారు. త్వరలో 3ఎం ప్రోగ్రామ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం విశిష్ట అతిథులు డాక్టర్ తిరుమలగిరి రంగయ్య , డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ విజయ భార్గవ్ , హోటల్ వివేరా అధినేత సద్ది వెంకటరెడ్డి , దిడ్డి బాలాజీ , బండారు రామ్మోహన్రావు , జిడ్డి నాగేశ్వరరావు హాజరై, మాట్లాడారు.ఈ కార్యక్రమంలో చావా ఫౌండేషన్ చైర్మెన్ చావా లింగారావు, డాక్టర్ ఆశ్లేష, డాక్టర్ అనిల్‌కుమార్,డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ జైస్వాల్, అడ్వా కేట్ సిద్ది రాములు , పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.



గీతకార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం వివిధ సందర్భాలలో కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భావండ్లపల్లి బాలరాజు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 22న హైదరాబాదులోని ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన మహా ధర్నాకు వేలాది మంది గీత కార్మికులు స్వచ్ఛందంగా తరలి వచ్చి విజయవంతం చేశారన్నారు. రాజకీయ పార్టీల కతీతంగా తరలివచ్చిన గీత కార్మికులు తమ ఆవేదనను వెళ్ళబుచ్చారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్థం చేసుకుని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ లో కేటాయించిన 30 కోట్లు వెంటనే విడుదల చెయ్యాలన్నారు. వృత్తిలో ప్రమాద నివారణకు చర్యలు తీసుకొని సేఫ్టీ మోకులు ఇవ్వాలన్నారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నీరా కేఫ్ ని బిడ్స్ కోరుతూ నోటిఫికేషన్ వేసిన దానిని ఉపసంహరించుకోవాలన్నారు. ఇది ప్రైవేటు వ్యక్తులకి పోవడం వల్ల నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం ఏర్పడ్డ టాడి కార్పొరేషన్ ద్వారా దీనిని నిర్వహించాలని సూచించారు. ఆయన వెంట కల్లుగీతకార్మికసంఘం జిల్లా కమిటీ సభ్యుడు కునూరు మల్లేశం ఉన్నారు.

కొండాలక్ష్మణ్ బాపూజీ ఆశయాలు నేటి యువతకు మార్గదర్శం



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

ఈనెల 27వ తేదీన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ.జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఉదయం 10:30 కు నిర్వహించే జయంతి వేడుకలలో తెలంగాణ రాష్ట్ర మంత్రులచే విడుదల కానున్న యూనిటీ చిత్రం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం పై డాక్యుమెంటరీ చిత్రం) ట్రైలర్ ను 23వ తేదీ సాయంత్రం రవీంద్ర భారతి, పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్లో శాసనమండలి సభ్యులు ఎల్. రమణ మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ ఆవిష్కరించారు. ఈ ట్రైలర్ 27వ తేదీన విడుదలయ్యే ఈ చిత్రంపై ఆసక్తిని నెలకొల్పింది. తెలంగాణ జాతిపిత గా పిలువబడే ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితానికి సంబంధించిన అనేక కోణాలను ఆవిష్కృతం చేశామని దర్శకులు బిబడుగు విజయకుమార్‌లి మరియు చిత్ర నిర్మాత చిరందాస్ ధనంజయలు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ నిర్వహించిన పాత్రే ఆయనను లితెలంగాణ గాంధీగాలి తీర్చిదిద్దింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్. రమణ మాట్లాడుతూ ఈ చిత్రాన్ని ప్రజల్లోకి తీసుకవెళ్లేందుకు ఫిలిండెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డిసి) వారితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. పూర్వ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనంద భాస్కర్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ జీవితం మనందరికీ ఆదర్శమని, కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను తెలంగాణ ప్రజలు గుర్తుంచుకున్న తీరు అబ్బురమని అన్నారు. జాతీయ చేనేత దినోత్సవ రూపకర్త యర్రమాద వెంకన్న నేత మాట్లాడుతూ చిత్ర దర్శకులు బడుగు విజయకుమార్ ప్రతిభాపాటవాలను కొనియాడారు. చిత్ర నిర్మాత చిరందాస్ ధనంజయ ప్రయత్నాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ నటులు మైం మధు, మాస్టర్ భాను, కెమెరా మహేష్ దుడుపల, ఎడిటర్ రాజు చెన్నూరి, సతీష్ చారీ, వాయిస్ ఓవర్ %క్ష్మజీవీ% రాజు, సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ చైర్మన్ జయరాజ్, గజం గురునాథం, గడ్డం వెంకటేశం, గుండేటి శ్రీధర్, రాంనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జాతీయ కౌన్సిల్ సమావేశంలో ఎండీ ఇమ్రాన్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఈనెల 22 నుండి 24వ తేదీల వరకు తమిళనాడు రాష్ట్రంలోని తిరుపూర్ మున్సిపల్ కార్పొరేషన్ కేంద్రంలో జరిగిన ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాలలో భువనగిరి జిల్లా కేంద్రనికి చెందిన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ హాజరయ్యారు. ఈ సమావేశాల్లో దేశవ్యాప్తంగా ఉద్యోగులు కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు 103 సంవత్సరాలుగా ఈ దేశంలో కార్మిక వర్గం పోరాడి సాధించిన చట్టాల రద్దు తో పాటు భవిష్యత్తులో కార్మిక వర్గం నిర్వహించాల్సిన పోరాటాలు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై సుదీర్ఘ చర్చ జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు ప్రధానంగా మధ్యాహ్న భోజనం, అంగన్వాడి , ఎన్ హెచ్ ఎం, 2వ ఏఎన్ఎంలు, గ్రామపంచాయతీ కార్మికులు, మున్సిపల్ ఇతర అనేక రంగాల్లో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు, సమ్మెలపై చర్చ జరిగినట్లు, రాష్ట్రంలో కార్మికుల నిర్వహించే ఆందోళన పోరాటాలకు జాతీయ సమితి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఇమ్రాన్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

మినీ ట్యాంక్‌బండ్‌పై స్వచ్ఛత హీ సేవ

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పురపాలక సంఘం అధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ పేరిట భువనగిరి మిని ట్యాంక్ బండ్ పై చైర్ పర్సన్ ఎన్నబోయిన ఆంజనేయులు ప్రత్యేక శానిటేషన్ పనులు తను నిర్వహించి ప్లాస్టిక్ కవర్లను, ప్లాస్టిక్ బాటిల్స్ ను, చెత్తా చెదారంను శుభ్రం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పురపాలక సంఘ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీల మౌన దీక్ష

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేటమండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి టీచర్స్ వర్కర్స్ చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి 14వ రోజు చేరింది. ఈ సమ్మెను పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అందరూ కలిసి మౌన దీక్ష చేయడం జరిగింది. ఈ సమ్మెను ఉద్దేశించి జిల్లా అధ్యక్షురాలు స్వప్న మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల డిమాండ్స్ అన్ని కూడా నెరవేరేవరకు సమ్మెను కొనసాగిస్తామని వివరించడం జరిగింది. ఈ సమ్మెలో మండల నాయకులు భాగ్యలక్ష్మి, శోభారాణి, రెడ్డి పద్మ, మాధవి ,రజిత, అరుణ, భారతి ,సుజాత, కవిత భూలక్ష్మి నిర్మల, విజయలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలం జాల గ్రామపంచాయతీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం మొక్కలు నాటి ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలు, పల్లెప్రకృతి వనాలు, డంపింగ్ యార్డ్ , గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు.పాఠశాలలో మట్టి సేకరణ చేయడం జరిగింది .పవిత్రమైనటువంటి మట్టిని భారత ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, ఉప సర్పంచ్ గంధముల నరసింహులు, వార్డు సభ్యులు పరమేశ్వర్ రెడ్డి, బాలా చారి, కనకయ్య ,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేర్ పట్టణంలో కొలనుపాక రోడ్డు,సంతోష్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి అధ్యక్షులు, టేస్కబ్ వైస్ చైర్మన్, గొంగిడి. మహేందర్ రెడ్డి హాజరయ్యారు. యూత్ సభ్యులు శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పస్పరి. శంకరయ్య బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, గౌడ్‌లిమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, కౌన్సిలర్ బేతి. రాములు, షరాబు.సంతోష్, మొరిగాడు సుజాత, కటకం. మల్లేష్ , వినయ్ ,సంపత్,రాజ్, ఎండి .మహమ్మద్, మంజుల దయ్యాల. సంపత్, జింకల. భరత్ తదీతరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ భువనగిరి మండల కమిటీ నియామకం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

డిసిసి అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ నియామకాలు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి తెలిపారు. ఉపాధ్యక్షులుగా గుమ్మిడేల్లి రమేష్, మైలారం వెంకటేశం, గోవర్ధన్ నాయక్, కొండాపురం గణేష్, బొబ్బలా మినరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ఉడుత కార్తిక్, గందమ్మల్ల వెంకటేష్, నల్ల సుదర్శన్, కార్యదర్శులుగా ఎడమ పెంటయ్య,యండి ఫకీర్, సిలివెరు నర్సింహ ,రంగ మల్లేష్, భూక్యా రఘునాయక్, ముడుగుల ఆనంద్, చిన్నబత్తిని లూర్దయ్యా, సహాయ కార్యదర్శులుగా కొండ అబ్బయ్య,పుట్ట కృష్ణ,అన్నెప్పు గణేష్ ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధంతాల మేరకు,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆశిస్తూ ఈ ఉత్తర్వు జారీ చేయూనైనది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
సోమవారం | సెప్టెంబర్ 25,2023 | www.navatelangana.com

కాంగ్రెస్ మునిపంపుల నూతన గ్రామకమిటీ ఎన్నిక

నవతెలంగాణ-రామన్నపేట

కాంగ్రెస్ పార్టీ మండలంలోని మురిపంపుల గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ శాఖ నూతన అధ్యక్షులుగా ఉయ్యాల నరసింహ, ఉపాధ్యక్షులుగా చిత్తలూరి మల్లేష్, యాదాసు దుర్గయ్య, కార్యదర్శిగా కంభంపాటి రమేష్, కోశాధికారిగా తొలుపునూరి మల్లేశ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు తాళ్లపల్లి బాలకృష్ణ, ప్రచార కార్యదర్శిగా కల్లూరి రవి, సహాయ కార్యదర్శిగా కట్టా అరుణ్, మైనారిటీ అధ్యక్షులుగా నాయిమొద్దిన్, కమిటీ సభ్యులుగా అశోక్ రెడ్డి, కూనూరు రాజు, అయ్యాడపు లక్ష్మా రెడ్డి, తాళ్లపల్లి దుర్గయ్య, కంభంపాటి ఉప్పలయ్య, సూరేపల్లి లచ్చయ్య, కూనూరు అంజయ్య, గునుగుంట్ల ఉపేందర్, ఉంద్రాతి చిన్న అంజయ్య తదితరులు ఎందుకయ్యారు.

బీఆర్ఎస్ దోపిడీ వ్యవస్థ అంతంకావాలి

- ఎమ్మెల్యే శానంపూడి అరాచకానికి హద్దే లేదు
- నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-పాలకవీడు

రాష్ట్రంలో 9 సంవత్సరాల కేసీఆర్ దరిద్రపు పాలనకు చరమగీతం పాడాలని, నల్గొండ ఎంపీ ఉత్తంకుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు.స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్ని వర్గాల ప్రజలను దోపిడీ చేస్తున్నారని, పేదల భూములు గుంజుకుంటున్నారని, ఇసుక, వైన్స్, మైన్స్ మాఫియా నడిపిస్తున్నారని ఆరోపించారు. మండలంలోని ఎల్లాపురం గ్రామంలో ఆదివారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తీగల శేషిరెడ్డి మరో 80 మంది ఎంపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యత తాము తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. గతంలో తాము ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు తప్ప, పాలకీడు మండలంలో ఒక్క ఇంటిని ఇచ్చారా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.స్థానిక ముస్లిం ఈద్ ప్రహరీకి రూ.5లక్షలు కేటాయిస్తున్నట్టు తెలిపారు. రైతుల అవసరార్థం మూసీ నదికి లిఫ్ట్, కమ్యూనిటీ హాలు నిర్మాణం త్వరలోనే చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్, మండలఅధ్యక్షుడు సుబ్బారావు, వైస్ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బైరెడ్డి జితేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ బుజ్జి మోతిలాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సప్పిడి నాగిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మీసాల ఉపేందర్, అందే రాజు, బెల్లంకొండ నరసింహారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు సతీష్, భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత



నాగారం :నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో శనివారం రాత్రి అక్రమ రవాణా చేస్తున్న పీడీఎఫ్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం ఎస్సై ముత్తయ్య వివరాలు వెల్లడించారు.యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం జంపల్లి ఆవాస గ్రామమైన చందునాయక్, తండావాసి దేవుసోత్ రెడ్య గూగుల్ అనిల్ రేషన్ బియ్యం ను అక్రమంగా తరలిస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది.దీంతో వారిని ఫణిగిరి గ్రామంలో పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. టాటా ఏసీ వాహనంలోని 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. విచారణ చేసి వారిపై కేసు నమోదు చేశారు.ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ వలికి వెంకన్న, కానిస్టేబుళ్లు, నాగరాజు, అప్సర్, లింగయ్య, హోంగార్డులు వెంకన్న శ్రీరాములు తదితరులు ఉన్నారు.

మహారాష్ట్ర సిమ్లెస్ కంపెనీలో లారీలకు లోడింగ్ అవకాశం కల్పించాలి

- యజమానుల ఆందోళన
- సమస్య పరిష్కారం చేస్తా
- ఎమ్మెల్యే చిరుమర్తిలింగయ్య



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని ఏపీ లింగోటం గ్రామ శివారులో గల మహారాష్ట్ర సిమ్లెస్ కంపెనీలో కేడి య బుకింగ్ ట్రాన్స్ పోర్ట్, ఇతర ట్రాన్స్‌పోర్ట్‌లతో ఉన్న ఒప్పందం ప్రకారం.. స్థానిక లారీ అసోసియేషన్. వారికి కూడా లోడింగ్‌కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ ది నార్కట్‌పల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కంపెనీ ఎదుట టెంట్ వేసి ధర్నాకు దిగారు. ఆ కంపెనీలో లోడింగ్ అయిన లారీలను బయటికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సోమ యుగంధర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పో లగోని నరేష్ మాట్లాడారు. ఒక సంవత్సర కాలం నుంచి ట్రాన్స్పోర్ట్. యజమానులు స్థానిక లారీలకు లోడింగ్ ఇవ్వడం లేదని, స్థానికంగా ఉన్న లారీ అసోసియేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా 200 లారీలు అందుబాటులో ఉన్నాయని, స్థానికంగా ఉన్న పరిశ్రమల్లో స్థానికులకు ట్రాన్స్‌ఫోర్ట్ ఇవ్వకపోవడం ఆందోళనకర విషయమని ఈ విషయాన్ని చాలా సార్లు కేడి య బుకింగ్ ట్రాన్స్ పోర్ట్, ఇతర ట్రాన్స్‌ఫోర్ట్ యజమానుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ స్పందించకపోవడంతో లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆందోళన దిగినట్లు పేర్కొన్నారు. స్థానిక లారీలకు లోడింగ్ అవకాశం ఇవ్వకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఆ సంఘం గౌరవ అధ్యక్షులు సామ కొండల్ రెడ్డి, సూరా రెడ్డి, పన్నాల నరేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఎక్కురి చిరంజీవి, జానకి రాములు, ఐలయ్య , బోయనరేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

స్థానికంగా ఉన్న మహారాష్ట్ర సిమ్లెస్ కంపెనీలో స్థానిక లారీలకు ట్రాన్స్పోర్ట్ కోసం అవకాశం కల్పించాలని న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదివారం ది లారీ అసోసియేషన్ నార్కట్‌పల్లి వారు చేస్తున్న ఆందోళన శిబిరానికి చేరుకొని భరోసా ఇచ్చారు. కంపెనీ యాజమాన్యంతో, ట్రాన్స్‌ఫోర్ట్ యాజమాన్యాలతో త్వరలోనే సంప్రదించి సమస్య పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తానని లారీ యజమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆందోళన విరమించాలని కోరారు.

ఆందోళన విరమించండి

ఎస్సై సైదాబాబు

మండల పరిధిలోని ఏపీ లింగోటం గ్రామ శివారులో ఉన్న మహారాష్ట్ర సిమ్లెస్ కంపెనీలో స్థానిక యజమానుల లారీలకు లోడింగ్ అవకాశం కల్పించాలని డిమాండ్‌తో యజమానులు చేస్తున్న ఆందోళన శిబిరాన్ని పరిశీలించి ఆయన మాట్లాడారు.లారీలకు లోడింగ్ కల్పించే విధంగా ఆ కంపెనీ యాజమాన్యంతో ట్రాన్స్‌ఫోర్ట్ యజమానులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని లారీ యజమానులు ఆందోళన విరమించాలని కోరారు. దీంతో లారీ యజమానులు ఆందోళనను విరమించారు..

తడి,పొడి చెత్తను వేరుచేసి ఇవ్వండి



- మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

నవతెలంగాణ-సూర్యాపేట

మహిళలు తమ ఇంటిలోని తడి ,పొడి,హానికరమైన చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బంధికి అందించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు.స్వచ్ఛ సర్వేక్షన్ 2023 కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక 34 వ వార్డులో 'స్వచ్ఛ హి సేవ' క స్పెషల్ వార్డ్ లెవెల్ పట్టణ ప్రగతి మీటింగ్‌ను నిర్వహించి వారు మాట్లాడారు.ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆ ఇంటి ప్రజలు ఆరోగ్యంగా సిరిసంపదలతో ఉంటారన్నారు.పారిశుధ్య నిర్వహణలో సూర్యాపేటకు మంచి గుర్తింపు ఉందని, ఆ గుర్తింపును ఇంకా మెరుగు చేసుకోవాలంటే ప్రజలు పారిశుధ్య నిర్వహణలో 100శాతం సహకరించాలన్నారు.మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి మాట్లాడుతూ మహిళలు ఎవరూ కూడా తమ ఇండ్లలోని చెత్తను మురికి కాలువలలో వేయొద్దన్నారు.చెత్తను వేరు చేసి మున్సిపల్ ట్రాక్టర్,ఆటో సిబ్బందికి ఇవ్వాలన్నారు.దోమల నివారణలో భాగంగా ఇంటిలో మురికి నీరు నిల్వ లేకుండా పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.34 వ వార్డ్ గృహ యజమానులు 100శాతం తడి,పొడి చెత్తను వేరు చేసి ఇస్తే 3 రకాల బుట్టలు ఇస్తామన్నారు.అనంతరం వార్డులో రోడ్డును ఊడ్చి చెత్త ఎత్తారు.ఈ కార్యక్రమంలో 34వ వార్డు కౌన్సిలర్ మడిపల్లి విక్రమ్,వార్డు అధికారి ఎస్ఎస్ఆర్ ప్రసాద్,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివప్రసాద్,ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బూర సతీష్ ,టీఎంసీ శ్వేత,ఉమారాణి, ఆర్పీ రోజా, అశ్విని, శివరాత్రి రవి,కిషన్,కాకి అమరేందర్‌రెడ్డి,పులిజాల ఉపేందర్,నయీమ్,ఉస్మాన్,పుష్ప,కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం అభివృద్ధిలో జిల్లాలోనే ప్రథమస్థానంలో తుంగతుర్తి నియోజకవర్గం

తుంగతుర్తి: రాష్ట్ర మంత్రులు ట్రబుల్ షుటర్ ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పర్యటనతో తుంగతుర్తి నియోజకవర్గం రూపురేఖలు పూర్తిగా మారనున్నాయా? ఈనెల 29న మంత్రులు తుంగతుర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆస్పత్రితో పాటు సెంట్రల్ లైటింగ్ సిస్టం, డివైడర్ల ఏర్పాటు మండల కేంద్రం నుండి వెలుగుపల్లి రోడ్డుకు అదేవిధంగా పెద్ద చెరువు వద్ద బ్రిడ్జి నిర్మాణం లాంటి కార్యక్రమాల శంకుస్థాపనకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో మంత్రుల చేతి మీదుగా జరగనున్నాయి.ఉమ్మడి రాష్ట్ర పరిపాలనలో అభివృద్ధికి ఆమడదూరంలో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న తుంగతుర్తి నియోజకవర్గం నేడు ప్రగతిపథంలో ముందంజలో ఉన్నది.గత ప్రభుత్వాల పరిపాలనలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేది ,నేడు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాలలో అండదండగా ఉంటున్నారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతూ దేశానికి ఆదర్శంగా ఉండడం గర్వనీయం. పుట్టబోయే బిడ్డనుండి చనిపోయే వ్యక్తి వరకు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయంటే ఆ ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని చెప్పొచ్చు.దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలుకావాలన్నా, సంక్షేమ పథకాలు కులమతాలకు అతీతంగా అందాలన్న రాష్ట్రంలో కేసీఆర్ పాలన తప్పనిసరి అని ప్రజలు కోరుకుంటున్నట్టు నియోజకవర్గ ప్రజల అభిప్రాయం.అందుకే మూడవసారి డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజల మాట.

మోడల్‌కాలనీ నిర్మాణం పూర్తికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి



హుజూర్‌నగర్:పట్టణంలోని రామస్వామి గట్టు వద్ద గత కాంగ్రెస్ హయాంలో నిర్మించిన మోడల్ కాలనీలో 3500 గృహాల నిర్మాణం పూర్తికి వెంటనే నిధులు కేటాయించి పూర్తి చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు జల్లేపల్లి వెంకటేశ్వర్‌రావు ఆదివారం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో కొన్ని ఇండ్లు 90 శాతం పూర్తికాగా మరికొన్ని 70శాతం,మరికొన్ని 60 శాతం పూర్తయ్యాయన్నారు.వెంటనే ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పట్టణంలోని అర్హులైన బడుగు, బలహీన వర్గాల వారికి పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు.పదేండ్లుగా నిధులు కేటాయించకపోవడంతో అసంపూర్తిగా ఉన్న ఇళ్లు శిథిలావస్థకు చేరుతున్నాయని,ఆ కాలనీలో నిర్మించిన ఇళ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారాయన్నారు.అదేవిధంగా సాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలో ఖరీఫ్‌లో రైతులు బోర్లు బావల కింద సాగుచేసిన కొద్దిపాటి వ్యవసాయ పొలాలు నీరు లేక ఎండిపోతున్నాయన్నారు.వెంటనే సాగర్ నీటిని విడుదల చేసి రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు.రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఆయన మంత్రి కేటీఆర్ కలిశానన్నారు.

మట్టి విగ్రహాల కమిటీలను ప్రోత్సహించడం అభినందనీయం



నకిరేకల్ :మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన కమిటీలను ప్రోత్సహించడం అభినందనీయమని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శనివారం రాత్రి డాక్టర్స్ కాలనీలో అక్షర గణపతి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద ఆ కమిటీ ప్రతినిధులకు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణహిత జీవన విధానాన్ని చర్చించే ఉద్దేశంతో పర్యావరణ పరిరక్షణ వేదిక, జెవివి, నకిరేకల్ మున్సిపాలిటీ సంయుక్తంగా మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన కమిటీలను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ మురారి శెట్టి ఉమారాణి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి, పర్యావరణ పరిరక్షణ వేదిక బాధ్యులు రాపోలు రఘు, సతీష్, కృష్ణమూర్తి, బికుమళ్ళ శ్రీనివాస్, రామకృష్ణ, మున్సిపాలిటీ పర్యావరణ ఇంజనీరు నాగరాజు, రఘునాథ్, నరసింహారావు పాల్గొన్నారు.

'నిజాయితీకి మారు పేరు కమ్యునిస్టు కార్యకర్తలు'

నవతెలంగాణ-చిట్యాల

సీపీఐ(ఎం) ఆరెగూడెం గ్రామశాఖ వ్యవస్థాపకులు లింగయ్య నిజమైన కమ్యూనిస్టు కార్యకర్తని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య అన్నారు. చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో ఆదివారం నిర్వహించిన లడే లింగయ్య ప్రథమ వర్ధంతి సభకు వారు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా లింగయ్య స్తూపానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. రాజకీయాలలో రోజు రోజుకు అవినీతి పేరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. లింగయ్య కుటుంబం అంతా ఎన్ని అడ్డంకులు, ఎన్ని నిర్బంధాలు వచ్చినా కడవరకు కమ్యూనిస్టు కుటుంబంగానే ఉన్నారని కొనియాడారు. గ్రామంలో కమ్యూనిస్టు పార్టీని అభివృద్ధి చేయడమే లింగయ్యకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జెండాను పార్టీ జిల్లా నాయకులు నగేష్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు లడే రాములు, గ్రామ శాఖ కార్యదర్శి లడే శ్రీను, వివిధ ప్రజా సంఘాల నాయకులు పేర్వారం రాములు,



శేఖర్, సత్తయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

29న జరిగే మంత్రి హరీశ్‌రావు పర్యటనను విజయవంతం చేయాలి



- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 29న తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగే మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు కోరారు.ఆదివారం మండలకేంద్రంలోని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నివాసంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో వంద పడకల ఆస్పత్రితో పాటు రోడ్డు విస్తరణ పనులు, కల్వర్టు నిర్మాణం, మండల కేంద్రంలో డివైడర్ల ఏర్పాటు తోపాటు పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరుకానున్నట్టు తెలిపారు.మండలం నుంచి 4వేల మందికి పైగా జన సమీకరణకు తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, దొంగరి శ్రీనివాస్, కటకం వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గోపగాని రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్‌గౌడ్, దేవాలయ చైర్మెన్ ముత్యాల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ కీర్తిరెడ్డి గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అసమ్మతి వర్గం ఆత్మీయ సమావేశం

నవతెలంగాణ-అనంతగిరి



బీఆర్ఎస్ కోదాడ అసమ్మతి వర్గం ఆత్మీయ సమావేశం శాంతినగర్ గ్రామంలోని ఆ పార్టీ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి వసతి గృహంలో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో కేసీఆర్ సూచనతో బొల్లం మల్లయ్య యాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపంచామన్నారు.నాటి నుండి పార్టీలో తమకు సరైన ప్రాధాన్యత ఇవ్వకుండా అవమానపరిచారని ఆరోపించారు.జరగనున్న ఎన్నికల్లో అభ్యర్థిని మార్చకుండా కోదాడ టికెట్ బొల్లం మల్లయ్యయాదవ్‌కు కేటాయిస్తే,తప్పనిసరిగా పోటీ చేస్తామని తేల్చి చెప్పారు.తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన మాకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం పార్టీ అధిష్టానం సూచనల మేరకు కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యేకు సహకరించామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు,ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నంబాబు, ఎండి మహబూబ్‌జానీ, వనపర్తిలక్ష్మీనారాయణ, వివిధ మండలాల ఎంపీపీలు నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీ చేరికలు



నవతెలంగాణ-కోదాడరూరల్

బీఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ రామసాని మంజులారెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అదేవిధంగా మోతే మండలం కూడలి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నుంచి 100 మంది శాసనసభ్యులు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ లో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే తమ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు.పేద ప్రజలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుంది అని ఆయన అన్నారు.పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారన్నారు.. పార్టీలో చేరిన వారిలో సిరికొండ మాజీ కాంగ్రెసఅధ్యక్షులు రామసాని ప్రభాకర్‌రెడ్డి, కూడలి గ్రామానికి చెందిన వార్డుసభ్యులు ఈసరం రాంబాబు, బండ్ల మధు, కుషనపల్లి ఉపేందర్,బొడ్డు గురుకృష్ణ,కనక రాము, శ్రీకాంత్, వెంకన్న, నాగమల్లు, హరి, ఎల్లమ్మ, పద్మ, ఎల్లమ్మ, చిలకమ్మా, నాగమ్మ, మంగమ్మ, ఉపేంద్ర, ఉప్పమ్మ, ఈదమ్మ, పాపమ్మ తదితర కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ లింగారెడ్డి, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, సిరికొండ సొసైటీ చైర్మన్ కొండపల్లి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామకోటయ్య, నాయకులు ముక్కిలినేని సతీషు, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీల పొరం అధ్యక్షులు కాంపాటి వెంకన్న, శివరంజన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు పాషా, గుండ్ల శీను, రామ్మూర్తి, తదితర నాయకులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జయంతిని జయప్రదం చేయండి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈనెల 26న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న చాకలి ఐలమ్మ 128 వ జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

గ్యారంటీ స్కీంలపై కాంగ్రెస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలోని కనగల్ మండలం జి.యడవెల్లి గ్రామంలో 6 గ్యారెంటీ స్కీంలపై ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి 6 గ్యారెంటీ స్కీం కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. గ్రామంలో చేపట్టిన ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

ఈ సందర్భంగా నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డిలు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీ స్కీమ్‌లను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కనగల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కూసుకుంట్ల రాజిరెడ్డి, సైదులు, నరేష్, విజయ్, నరేందర్, శివ, పరమేష్, రాములు, లింగయ్య, రవి, నాగరాజు, సిహెచ్. సైదులు తదితరులు పాల్గొన్నారు.

బీఎన్ తిమ్మాపూర్ యాదవ సంఘం అధ్యక్షునిగా తోటకూర రమేశ్‌యాదవ్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని బిఎన్ తిమ్మాపురం గ్రామం శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షునిగా తోటకూర రమేష్ యాదవ్, యూత్ అధ్యక్షులు గా ఉడుత మణికంఠ లను జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు పుట్ట వీరేశ్ యాదవ్, ఎంపిటిసి ఉడుత శారదా ఆంజనేయులు యాదవ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా నా ఎన్నికకు సహకరించిన మా గ్రామ యాదవ సోదరులకు కృతజ్ఞతలు తెలుపుతూ మా యాదవ సోదరుల హక్కుల కొరకు పోరాడుతూ యాదవ సంఘం అభివృద్ధి కి సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల సంగం చైర్మన్ గజ్జి గోపాల్, హై స్కూల్ చైర్మన్ ఉడుత మహేందర్ విజయ డైరీ చైర్మన్ ఉడుత అశోక్, మాజీ గొర్ల కాపార్ల సంగం అధ్యక్షులు గజ్జి నర్సింహ కుచ్చుల ఐలయ్య ఉడుత అమరెందర్, తోటకూర నవీన్ కుచ్చుల భిక్షపతి,గంగల రాములు,మెడబోయిన పోషయ్య,యాదవ కులస్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

పాఠశాలకు వంటపాత్రలు అందజేత

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని కుర్రారం గ్రామంలో రావుల బాలకృష్ణ జ్ఞాపకార్థం కుర్రారం ప్రాథమిక పాఠశాలకు రాగుల నరేష్, నగేష్ మధ్యాహ్న భోజనం వండడం కోసం వంట పాత్రలు ఆదివారం సర్పంచ్ మమత బాలస్వామికి అందజేశారు. అనంతరం సర్పంచ్ వారినీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బసవయ్య, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎలక్షన్ టాక్
సోమవారం సెప్టెంబర్ 25,2023 www.navatelangana.com

బీఆర్ఎస్ అధికారంలో రావాలని 'మొక్కుబడి యాత్రలు'

నవతెలంగాణ-చిట్యాలటౌన్

సీఎం కేసీఆర్ నాయకత్వంలో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని, మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యేగా గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యేగా చిరుమర్తి లింగయ్య మూడోసారి వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత కూనూరు సంజయ్ దాస్‌గౌడ్ మూడు రోజుల "మొక్కుబడి యాత్ర" ను చేపట్టారు. మొదటి రోజు యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామీ, కోమరవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంధ్భంగా సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి రాజు, కూనురు పెద్ద నరసింహ, అనుమోజు వెంకటాచారి, శ్రీకాంత్, సత్య నారాయణ, బైరు మంగమ్మ, ఉమా, తండా శోభ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-దేవరకొండ

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ మండలం చిమలకుంట తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 100మంది శాసన సభ్యులు రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారన్నారు. ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, టీవీఎన్ రెడ్డి, కాశిరెడ్డి రవీందర్ రెడ్డి, జైహింద్‌రెడ్డి, రేపాని ఇద్దయ్య, చందు నాయక్, సాయిరాం, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎదురుచూపులకు మోక్షం..

- మంత్రి కేటీఆర్ పర్యటనకు ఖరారైన ముహూర్తం
- అక్టోబర్ 2 న ప్రగతి నివేదన సభ
- పలు ప్రారంభోత్సవాలు.. శంకుస్థాపనలు
- శరవేగంగా నల్లగొండలో అభివృద్ధి పనులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ నల్లగొండ జిల్లా పర్యటనకు ఎట్టకేలకు ముహూర్తం ఖరారైంది. నల్లగొండ పట్టణంలో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం.. నూతన పనులకు శంకుస్థాపన చేసేందుకు గత కొంతకాలంగా కేటీఆర్ జిల్లా పర్యటన ఉంటుందని చెప్పినా వివిధ కారణాలతో పలుమార్లు వాయిదా పడుతూ వస్తుంది. ఈసారి వచ్చే నెల రెండవ తేదీన జిల్లాలో కేటీఆర్ పర్యటిస్తారని, ఇప్పటికే బీఆర్ఎస్ వర్గాలు పేర్కొంటున్నాయి. కాగా కొంతమంది బీఆర్ఎస్ నేతలు, జిల్లా అధికారులు మాత్రం ఈసారైనా పర్యటన ఉంటుందా లేదా అనే సంశయంలో పడ్డారు. అయితే కేటీఆర్ పర్యటన ఖరారు అయిందని అక్టోబర్ 2న నల్లగొండ జిల్లా కేంద్రంలో పర్యటించి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారని, సాయంత్రం ఎన్జీ కళాశాల మైదానంలో ప్రగతి నివేదన బహిరంగ సభ ఉంటుందని, ప్రతి వార్డు నుండి ప్రజలు తరలిరావాలని మున్సిపల్ చైర్మెన్ పట్టణ ప్రజలకు పిలుపునిస్తూ విడుదల చేసిన ప్రకటన ఇప్పటికే వాట్సాప్ గ్రూప్‌లలో చెక్కర్లు కొడుతుంది. ఈ మెసేజ్‌ని చూసిన బీఆర్ఎస్ నేతలు, జిల్లా అధికారులు కేటీఆర్ పర్యటన ఖరారు అయినట్లేనని, ఇన్నాళ్ల ఎదురుచూపులకు మోక్షం లభించిందని, పూర్తయిన పనులు ప్రారంభం చేయబడతాయని, నూతన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరుగుతుందని చర్చించుకుంటున్నారు.

ప్రారంభోత్సవాలు...

114.60 కోట్లతో క్లాక్ టవర్ నుండి మర్రిగూడ జంక్షన్ వరకు నిర్మించిన రోడ్డును, 8 కోట్ల రూపాయలతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్, 90 కోట్లతో నిర్మించిన ఐటీ టవర్, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో 1.15 కోట్లతో నిర్మించిన నిరాశ్రయుల భవనం, బస్టాండ్ సర్కిల్‌లో 40 లక్షలతో నిర్మించిన సుభాష్ చంద్రబోస్ జంక్షన్, కోటి రూపాయలతో నిర్మించిన డీఈఓ ఆఫీస్ పక్కన గల రైతుబజార్, 50 లక్షల రూపాయలతో నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జంక్షన్, ఎన్జీ కళాశాల ముందు వీధి వ్యాపారుల కోసం ఏర్పాటు చేసిన షాపులను ప్రారంభిస్తారు.

శంకుస్థాపనలు...

నల్లగొండ పట్టణంలో 8 పనులకు శంకుస్థాపన చేయనున్నారు.



జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్లో అన్ని పనులకు ఒకే కేంద్రం వద్ద శంకుస్థాపనలు చేసున్నారు. 45 కోట్ల రూపాయలతో మర్రిగూడ జంక్షన్ ఫ్లై ఓవర్‌కు శంకుస్థాపన, 91 కోట్లతో నిర్మించిన కళాభారతి, 140 కోట్లతో నిర్మించిన ఉదయసముద్రం 57 కోట్లతో అమృత్ 2.0 పనులు, 216 కోట్ల రూపాయలతో యూజీడీ పనులు, 12 కోట్లతో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్, రీజనల్ ఆఫీస్, 55 కోట్లతో పట్టణంలోని వివిధ వార్డులలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు, అదేవిధంగా 36 కోట్లతో ఎన్జీ కళాశాలలో అదనపు తరగతి గదుల భవనాలు, పచ్చల సోమేశ్వరాలయం ఛాయా సోమేశ్వరాలయంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

అభివృద్ధి పనుల ప్రగతి పరిశీలన

సభను విజయవంతం చేయాలని పిలుపు

కేటీఆర్ పర్యటనకు శర వేగంగా జరుగుతున్న ఏర్పాట్లు, అభివృద్ధి పనులను శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ నల్లగొండ పట్టణంలో కేటీఆర్ శంఖు స్థాపన, ప్రారంభం చేయనున్న పలు అభివృద్ధి పనులను అధికారులతో కలిసి ఆదివారం పర్యవేక్షించారు. మర్రిగూడ బైపాస్ జంక్షన్, ఐటి హబ్, సమీకృత వెజ్, నాన్ వెజ్ మార్కెట్, ఎన్జీ కళాశాలలో పనులు పరిశీలించి నిర్వహించే కార్యక్రమాలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్ర శేఖర్‌రావు 1300 నుండి 1400 కోట్లతో నల్లగొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. అన్ని పనులు కూడా సంవత్సరం నుండి రెండు సంవత్సరాలలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ప్రగతి నివేదన సభ నిర్వహిస్తామని, ఈ సభలో నల్గొండ అభివృద్ధిని కాంక్షించే యువత, మేధావులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో ముఖ్యంగా ఐటీ హబ్ ప్రారంభం వలన యువతకు ఎంతో ఉపయోగం అని, ఐటీ హబ్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. దీనిని ఇక్కడ విద్యను అభ్యసించే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంత్రి కేటీఆర్ పర్యటన దృష్ట్యా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని, పనులన్నింటినీ ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలఅదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమణాచారి, అర్ అండ్ బీ ఈఈ నరేందర్ రెడ్డి, ప్రజారోగ్య శాఖ ఈఈ సత్యనారాయణ, టౌన్ ప్లానింగ్ అధికారి నాగిరెడ్డి, మిన్సిపల్ డీఈలు, ఏఈలు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

సాయంత్రం ప్రగతి నివేదన సభ...

అదే రోజు సాయంత్రం నల్లగొండ పట్టణంలో నిర్వహించే ప్రగతి నివేదన సభలో కేటీఆర్ పాల్గొని బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తారు. శాసన సభ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ప్రగతి నివేదన సభ ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడి ప్రణాళిక చేస్తున్నారు. ఎన్జీ కాలేజీ మైదానంలో సభ నిర్వహించేందుకు స్థల పరిశీలన చేస్తున్నారు. గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నల్లగొండను దత్తత తీసుకుం టానన్న హామీ మేరకు.. నీలగిరి పట్టణాభివృద్ధి కోసం భారీగా నిధులు కేటాయించిన విషయం తెలిసిందే. పట్టణంలో రహదారుల విస్తరణ, సుంద రీకరణ, సెంట్రల్ లైటింగ్ సిస్టం, ఐటీ హబ్ రూపు దిద్దుకున్నాయి. కేటీఆర్ చేత అభివృద్ధి పనులను ప్రారంభించడానికి అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది.

ఎన్నికలలో కమ్యూనిస్టుల పాత్ర కీలకం

- ప్రజా సమస్యలపై ఇంటింటికి సీపీఐ(ఎం)
- ముఖ్యకార్యకర్తల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

రానున్న ఎన్నికల్లో కమ్యూనిస్టుల పాత్ర కీలకమని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న తెలంగాణ ఎన్నికల్లో కమ్యూనిస్టులు కీలకంగా వ్యవహరిస్తారని చెప్పారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నామని, ప్రజలు కమ్యూనిస్టుల పట్ల విశ్వాసంగా ఉన్నారని చెప్పారు. సమస్యలపై జరుగుతున్న పోరాటాలకు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. ఎన్నికల ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమయ్యిందని ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసిపోయాయని తమ ఆధిపత్యం కోసం పాకులాడుతున్నాయని విమర్శించారు. ప్రజలను పక్కదోవ పట్టించేందుకు ఈ రెండు పార్టీలు ప్రయత్నిస్తున్నాయన్నారు. మాటలతో ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వాలను ఈ ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు త్వరలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతి ఇంటికి వెళ్లి పాలకుల విధానాలు వివరించి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి క్షేత్రస్థాయిలో పోరాటాలు చేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా పని చేయలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘ జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు గాదె పద్మ, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, రేమిడల పరుశురాములు, వినోద్‌నాయక్, నాయకులు రొండి శ్రీనివాస్, దయనంద్, సైదులు, ఊర్మిల, కరిమున్నిసా, ఎర్ర నాయక్, ఖాజా మొయినోద్దీన్, దేవయ్య, పిల్లుట్ల సైదులు, కోటిరెడ్డి, పతని శ్రీను, చిరుమళ్ల బిక్షం, వెంకట్‌రెడ్డి, మల్లయ్య, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమపథకాలను ప్రచారం చేయండి



- జెడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రతి గడపగడపకు ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా కార్యకర్తలు ప్రచారం చేయాలని జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. నార్కట్‌పల్లి పట్టణంలోని జీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మూడో సారి సీఎంగా కేసీఆర్ అవుతారని కార్యకర్తలు ప్రతి గడపకు వెళ్లి అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించాలన్నారు. విపక్షాలు ఎన్ని అవరోధాలు సృష్టించినా కారుదే మళ్లీ సర్కారని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ప్రజల వెంటే ఉంటున్నామని వారే తమ బలమన్నారు. కార్యకర్తలే తన బలం, బలగామని వారికి ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సర్పంచులు గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'కార్యకర్తలే నా బలం.. బలగం'



నవతెలంగాణ-చింతపల్లి

కార్యకర్తలే నా బలం నా బలగం అని మాజీ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రశాంత పురి తండా గ్రామ పంచాయతీకి చెందిన బీజేపీ నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కురుమేడి గేటు మీద ఉన్న భాగ్యమ్మ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరకొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని, డబ్బున్న లేకున్నా కార్యకర్తల కోసం రాత్రింబగళ్లు కార్యకర్తల కోసమే కష్టపడతామని తెలిపారు. చింతపల్లి మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఏ పార్టీలోకి వెళ్లలేదని, దుష్ప్రచారం మాత్రమే చేస్తున్నారని చెప్పారు. కురుమేడు గ్రామంలో మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఉద్యమకారుడు అనంతుల రామకృష్ణ, కార్యకర్తలు, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. మాజీ జెడ్పిటిసి హరి నాయక్ ఆధ్వర్యంలో ప్రశాంతి పురి తండాలో బిజెపి నాయకులు,బిఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్యగౌడ్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఉప్పు శేఖర్, మాజీ సర్పంచులు గౌని జంగయ్య గౌడ్, కురుమేటి బజారు,, నర్సిరెడ్డి కురుమేడు ఆరో వార్డు వెంకటంపేట జంగయ్య, నాలుగో వార్డు సభ్యులు చిక్కొండ , జంగయ్య కురుమ సంఘం అధ్యక్షులు నాది రమేష్ నాదరి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

- ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భీమిడి మాధవరెడ్డి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

అక్టోబర్ 6 7 8 తేదీలు హైదరాబాదులోని కేబి కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్న ఫోటో ఎక్స్పో 2023 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భీమిడి మాధవరెడ్డి కోరారు. భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఆదివారం స్థానిక మార్కండేయ స్వామి దేవాలయంలో మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 23 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై వాల్ పోస్టర్ని ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు మారుతున్న కాలనుగుణంగా ప్రతి సంవత్సరం నూతన కెమెరాలు కొనుగోలు చేయాల్సిన ఆవశ్యకత ఫోటోగ్రాఫర్లకు ఏర్పడిందని ఆయన అన్నారు కానీ సుమారు 28 శాతం జీఎస్టీ తో ఫోటోగ్రాఫర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు, ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఉందని దైనిక అనుగుణంగా వారికి సబ్సిడీ రుణాలతో పాటు ఇల్లులేని ఫోటోగ్రాఫర్లకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనితోపాటు 50 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ కి 4000 పెన్షన్ అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. సాంకేతిక ఆధునికతలతో ఏర్పాటు చేసిన 2023ఫోటో ఎక్స్పో కార్యక్రమంలో ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ హాజరై నూతన సాంకేతికాన్ని అలవర్చుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భోగచంద్రశేఖర్, మండల అధ్యక్షుడు గుద్దేటి పాండు, ప్రధాన కార్యదర్శి కేమ విష్ణుమూర్తి, ఉపాధ్యక్షులు రచ్చ సుధాకర్, సహాయ కార్యదర్శి రవ్వ నవీన్, కోశాధికారి చెక్క శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు దోరణాలగణేష్, కార్యవర్గ సభ్యులు గోదాసు సత్యనారాయణ, విగ్నేష్, దొడ్డిమోని వంశీధర్, పెండం బాల్ లింగం, చెక్క మల్లేష్, సభ్యులు సీత శ్రవణ్, రత్నం, వెంకటాచారి, సురేష్, నరేష్, శీను స్వామి, ఉమాకాంత్, నగేష్, సంతోష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

'కష్టపడిన వారికి టికెట్ ఇస్తే గెలుపు ఖాయం'

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ, కార్యకర్తలకు అండగా ఉన్న వారిని గుర్తించి పార్టీ వారికి టికెట్ ఇస్తే నియోజకవర్గంలో గెలుపు ఖాయమని టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు. ఆదివారం నకిరేకల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో కొందరు తమ రాజకీయ అస్తిత్వం కోసం స్వార్థంతో పార్టీలోకి దిగి పార్టీ కోసం పనిచేస్తున్న వారిలో చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. నియోజకవర్గాన్ని మీరు ఇరువురు ఏమన్నా పంచుకున్నారా.. మీ రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీని వాడుకుంటూ నువ్వు కాకపోతే ఆయన, ఆయన కాకపోతే నువ్వేనా.. ఇతర దళిత బిడ్డలకు అవకాశం రావద్దా..అని నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-మిర్యాలగూడ

వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు 200 మంది ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని రాజ్యసభ సభ్యులు లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, వేములపల్లి మండల యువజన అధ్యక్షులు పిండి సతీష్‌రెడ్డి అధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ ప్రతి ఇంటికీ సంక్షేమం అందిస్తూ ప్రతి ముఖంలో ఆనందం నింపుతున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, ఎంపీటీసీ నంద్యాల శ్రీరాంరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కందుల నాగిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు సందనబొయిన చంద్రయ్య మాలవత్ రవీందర్‌నాయక్, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, నిడుగొండ రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయాన్ని కార్పొరేట్ చేయడానికే బీజేపీ అడుగులు

- తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటం గర్వించదగిన చరిత్ర
- పెద్దకందుకూరు అమరుల యాదిలో బహిరంగ సభ

యాదగిరిగుట్ట: వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగించడం కోసం మోడీ ప్రభుత్వం అడుగులు వేస్తుందని, రానున్న కాలంలో ప్రగతిశీల ఉద్యమాలకు, శక్తులకు ఊపునిచ్చే ఉద్యమాలు రావడం ఎలాంటి సందేహం లేదని సిపిఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరులో అమరుల యాదిలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటం గర్వించదగిన చరిత్ర అన్నారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా దున్నేవానికి భూమి కావాలని వెట్టి చాకిరి నిర్మూలించాలని జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4000 మంది అమరులయ్యాం న్నారు.ఆనాడు తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తితో అమరజీవి కామ్రేడ్ వీరవెల్లి మల్లా రెడ్డి కమ్యూనిస్టు పార్టీలో చేరి ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో కీలక భూమిక పోషించారని,ఆయన ఈ ప్రాంతంలో అనేకమంది కమ్యూనిస్టు పార్టీ లోకి తీసుకొచ్చి కందుకూరుకు మొదటి సర్పంచ్ గా ఎన్నికయ్యారని తెలిపారు.ఆనాటి నుండి ఈనాటి వరకు దాదాపు 58 మంది అమరులయ్యారని వారిని స్మరించుకోవడం అభినందనీయమన్నారు.నేడు దేశంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీలు పేద ప్రజలకు ఎలాంటి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం లేదని విమర్శించారు. చరిత్ర నుంచి అనుభవాలు గుణపాటాలు తీసుకొని ప్రజలను పోరాట మార్గాన ప్రయాణింప చేయాలన్నారు.ముందుగా అమరజీవి కామ్రేడ్ వీరవెల్లి మల్లారెడ్డి స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.గ్రామ పుర వీధుల గుండా ప్రదర్శన నిర్వహించి పోచమ్మ గుడి వద్ద బహిరంగ సభ నిర్వహించారు.ముందుగా 58 మంది అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ ,సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు ,సిపిఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి ,సర్పంచ్ భీమ గాని రాములు గౌడ్ ,మాజీ సర్పంచ్ భీమ గాని మాధవి ,శాఖ కార్యదర్శి కాలే స్వామి ,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ ,పత్తి నరసింహులు ,జమ్ము వెంకటేష్ ,కాలే వెంకటేష్, జోగు యాదగిరి, గుర్రం కిష్టయ్య ,మిర్యాల చంద్రయ్య ,వీరవెల్లి మల్ల రెడ్డి కుమారుడు భాస్కర్ రెడ్డి ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రసవత్తరంగా సాగిన రైస్‌మిల్లర్స్ ఎన్నికలు

- అధ్యక్షులుగా శ్రీనివాస్, కార్యదర్శిగా వెంకటరమణ చౌదరి ఏకగ్రీవం
- మూడు పదవులకు బ్యాలెట్ ద్వారా ఎన్నికలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ 2023-25 పాలకవర్గం ఎన్నికలు ఉత్కంఠ భరితంగా ఆదివారం అసోసియేషన్ భవనంలో జరిగాయి. రైస్ మిల్లర్స్ అధ్యక్షులుగా గౌరు శ్రీనివాస్ పేరును రాష్ట్ర మిల్లర్స్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ ప్రతిపాదించగా డాక్టర్ బండారు కుశలయ్య బలపరిచారు. నామినేషన్ల సమయం ముగిసే వరకు ఏ ఒక్కరు అధ్యక్ష స్థానానికి పోటీ చేసేందుకు ముందుకు రాకపోవడంతో గౌరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిల్లర్స్ ప్రధాన కార్యదర్శిగా వెంకటరమణ చౌదరి ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్ష పదవికి ముగ్గురు పోటీ చేశారు. వెంకటేశ్వర్లు ఎస్, గుడిపాటి శ్రీనివాస్, గంట సంతోష్‌రెడ్డిలు పోటీ చేయగా గుడిపాటి శ్రీనివాస్ పై ఐదు ఓట్ల మెజార్టీతో సంతోష్‌రెడ్డి ఎన్నికయ్యారు. రైస్ మిల్లర్స్ కార్యదర్శి (2) పదవికి రంగా లింగయ్య, మాశెట్టి శ్రీనివాస్, గుడిపాటి అప్పారావు, పోటీ చేయగా మాశెట్టి శ్రీనివాస్‌పై 27 ఓట్ల మెజార్టీతో రంగ లింగయ్య ఎన్నికయ్యారు. కోశాధికారిగా పైడిమరి సురేష్, చిల్లంచర్ల శ్రీనివాస్, పోటీ చేయగా పైడిమరి సురేష్ పై చిల్లం చల్ల సుదర్శన్ 21 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 10 మంది కార్యవర్గ సభ్యుల కోసం 35 మంది అభ్యర్థులు పోటి పడగా డ్రా పద్ధతిలో 10 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక చేశారు. కార్యవర్గ సభ్యులుగా గౌరు శంకర్‌రావు, రాయిని శ్రీనివాస్, బూరుగు సత్యనారాయణ, పబ్బతి కర్ణాకర్‌రావు, పైడిమరి రంగనాథ్, వెన్నె వెంకట కాశి రామారావు, ఓరుగంటి సత్యనారాయణ, గార్లపాటి శ్రీనివాస్, గార్లపాటి మధు, ఓరుగంటి రమేష్ లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ప్రభుత్వ కేంద్రం డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పందిరి రవీందర్ వ్యవహరించారు. మిల్లర్స్ ఎన్నికల్లో 85 మంది తమ ఓటు హక్కునువినియోగించుకోవలసి ఉండగా నలుగురు విదేశీ పర్యటనలో ఉండడంవల్ల "81" మంది తమ ఓటు హక్కునువినియోగించుకున్నారు. విజయం సాధించిన అభ్యర్థులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో పెద్ద సంఖ్యలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. శాలువాలు కప్పి పూల మాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, జిల్లా నాయకులు డాక్టర్ బండారు కుశలయ్య రేపాల మధుసూదన్, రేపాల అంతయ్య గార్లపాటి ధనమలయ్య, మంచుకొండ వెంకటేశ్వర్లు, వింజం శ్రీధర్, నూకల హనుమంతరెడ్డి, రంగా రంజిత్, రంగా హరినాథ్, రంగా శ్రీధర్, వింజం రాజేందర్ ప్రసాద్, ముక్క రామ్మూర్తి, వల్లే జనార్దన్‌రెడ్డి, రంగా శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అధికార దాహం పట్టుకుంది

● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి

నవతెలంగాణ-మోత్కూరు

పదేండ్లుగా అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్‌కు అధికార దాహం పట్టుకుందని, దాంతోనే తెలంగాణ ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకోవడానికి ఆచరణ కు సాధ్యం కాని అమలు చేయలేని స్కీంలను ప్రకటించిందని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి విమర్శించారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటం చేసిన ప్రజలు కాంగ్రెస్ 60 ఏళ్ల అధికారంలో ఉండి వారు ఏం చేశారో, ఎన్నిఇబ్బందులు పెట్టారో చూశారన్నారు. జాతీయ పార్టీగా కాంగ్రెస్ కు దేశవ్యాప్తంగా ఏ పాలసీ చేసినా, ఏ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినా ఒకే విధానంతో ఉండాలని, కాని కాంగ్రెస్ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో మాట మాట్లాడితే ప్రజలు ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే రూ.4 వేల పింఛన్,ఆరు స్కీంలు అమలు చేస్తామని చెబుతున్నారని, ఇవే పథకాలను ప్రస్తుతం అధికారంలోకి ఉన్న రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో ఎందుకు అమలు చేయడం లేదన్నారు. ఇక్కడ ప్రకటించిన పథకాలను ముందుగా ఆ రాష్ట్రాల్లో అమలు చేస్తే తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తే నిజంగానే కేసీఆర్ కంటే మంచి పథకాలు అమలు చేస్తారని ప్రజలు నమ్ముతారన్నారు. కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలను మించి అమలు చేస్తామని చెప్పగలిగే దమ్ము, ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. నేటి వరకుకాంగ్రెస్ లో సీఎం అభ్యర్థి ఎవరో తెలియదని, మాకు ప్రజలపై నమ్మకం, విశ్వాసం ఉండటంతోనే సీఎంగా కేసీఆర్ తో పాటు 115 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించామని, ఆ నమ్మకం, విశ్వాసం ఉంటే కాంగ్రెస్ లో సీఎంను ఎవరిని చేస్తారో చెప్పాలని సవాల్ చేశారు. మాకు అధికార దాహం లేదని, ప్రజలు నమ్మి ఓట్లువేస్తే అధికారంలో ఉంటే చేస్తామని, లేకుంటే ఇంట్లో కూర్చుంటామన్నారు.తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆస్పత్రికి



ఈనెల 29న శంకుస్థాపన చేయడానికి వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, మంత్రి జగదీష్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేగాదరి కిశోర్ కుమార్ వస్తున్నారని, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మోత్కూరు, అడ్డగూడూరు మండలాల నుంచి 2 వేల మంది తుంగతుర్తికి తరలి రావాలని కోరారు. మోత్కూరులో పోస్టుమార్టం, 30 పడకల ఆస్పత్రి అప్ గ్రేడ్ కోసం కూడా తుంగతుర్తిలోనే మంత్రి హరీష్ రావు ప్రకటిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, వైస్ ఎంపీపీ బుశిపాక లక్ష్మీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, ప్రధానకార్యదర్శి గజ్జి మల్లేష్, మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొండా సోంమల్లు, సింగిల్ విండో చైర్మన్లు కంచర్ల అశోక్ రెడ్డి, పొన్నాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య అడ్డగూడూరు ఎంపీపీ దర్శనాల అంజయ్య, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, నాయకులు చౌగోని సత్యంగౌడ్, ఎండి.మజీద్, దాసరి తిరుమలేష్, మల్లం అనిత, దబ్బెటి శైలజ, కట్టా ఇంద్రజ్యోతి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

కులాన్ని యూనిట్‌గా తీసుకోవాలి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ప్రభుత్వం చేనేతలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శమని అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు బొల్ల శివశంకర్ అన్నారు. ఆదివారం నారాయణపురం చేనేత సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం పద్మశాలి కులాన్ని యూనిట్ గా తీసుకొని ప్రభుత్వ పథకాలు అందించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందించనున్న స్టాండ్లు మొగ్గాల పథకంకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వ రద్దు చేసిన చేనేత పథకాలను బోర్డులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అఖిలభారత పద్మశాలి యువజన విభాగం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్ మాట్లాడుతూ పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జ్ఞాపకార్థం భువనగిరి,మునుగోడు అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీలకు సీట్లు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో,నారాయణపురం చేనేత సహకార సంఘం అధ్యక్షులు బోళ్ల విఠల్,ఉపాధ్యక్షులు సంగిశెట్టి లక్ష్మీనారాయణ, మార్కండేయ స్వామి దేవస్థానం అధ్యక్షులు సూరపల్లి కుచేల్,పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సూరపల్లి జనార్ధన్,సహకార సంఘం కార్యవర్గ సభ్యులు వంగరి రఘు, ఏలే నరసింహ,సూరపల్లి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ అభివృద్ధే లక్ష్యం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని 4,5,6,15 వార్డుల్లో ఆయన పర్యటించి, వార్డుల్లోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా రజకసంఘం భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఉప ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలుచేస్తున్నామని తెలిపారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, కౌన్సిలర్ ఆలె నాగరాజు, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ముటుకులోజు దయాకరచారి, కేతరాజు గోపాల్, కొయ్యడ శేఖర్‌గౌడ్, బొడ్డు ముత్యం, గడ్డం రాజరత్నం, గ్యార కిష్టయ్య, చామకూర రాజయ్య, యాదయ్య, రావుల స్వామి, అంజయ్య పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్‌బాపూజీ జీవితచరిత్ర డాక్యుమెంటరీ ట్రైలర్ విడుదల

నవతెలంగాణ-చౌటుప్పల్

ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ జీవిత చరిత్ర డాక్యుమెంటరీ ఫిలిమ్ ట్రైలర్‌ను ఈ నెల 23 హైద్రాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎమ్మెల్సీ రమణ, మాజీ ఎంపీ రాపోలు ఆనందభాస్కర్, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకులు ఎం.హరికృష్ణలు విడుదలచేశారని పద్మశాలి సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు చిరందాసు ధనుంజయ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న రవీంద్రభారతి మెయిన్ థియేటర్‌లో రాష్ట్ర మంత్రులతో డాక్యుమెంటరీ ఫిలిమ్‌ను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యావేత్త బండిరాజుల శంకర్ కు 'అమ్మ యాది' పెండెం ఫౌండేషన్ పురస్కారం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ , బండిరాజుల. శంకర్ ను "అమ్మ యాది" పెండెం ఫౌండేషన్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, పెండెం. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన పురస్కార ప్రదానోత్సవంలో ముఖ్యఅతిథి డా. నందిని సిధారెడ్డి, డా. అందెశ్రీ చేతుల మీదుగా పురస్కారాన్ని అందజేశారు. గత నాలుగు దశాబ్దాలుగా విద్యారంగంతో పాటు సామాజిక, సాహితీ రంగాల్లో అందిస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త డా. నాళం శంకరం కు జీవన సాఫల్య పురస్కారం, పెసరు. లింగారెడ్డి, పాశికంటి .వెంకటరమణ, తొర్రి. ఉప్పలయ్యలు ఫౌండేషన్ పురస్కారాలందు కున్నారు.కార్యక్రమానికి డా. పోరెడ్డి రంగయ్య సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ విద్యాలయ అధ్యాపక బృందం, ఆలేరు పట్టణ ప్రముఖులు శంకర్‌ను అభినందించారు.

సింగిల్‌విండో చైర్మెన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కందుల విక్రాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో కేక్ కట్ చేయించి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, కౌన్సిలర్ కూరెళ్ళ కుమారస్వామి, గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, యూత్ జిల్లా నాయకులు ఎండి.అయాజ్, గండమల్ల ప్రవీణ్, దండ్ల కళ్యాణ్, కురెళ్ళ రమేష్, ఇంద్ర శేఖర్, ప్రభాకర్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని పోరును రాజేద్దాం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని,స్థానిక ఎమ్మెల్యే ,ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత ను డిమాండ్ చేస్తూ ప్రజలను ఐక్యం చేస్తూ ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తూ, ప్రజా పోరును రాజేద్దామని సీపీఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ డివిజన్ కార్యదర్శి బెజాడి కుమార్ ప్రజలకు పిలుపు నిచ్చారు. ఆదివారం ఆలేరు సీపీఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ కార్యాలయంలో ఆలేరు పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ,ఆలేరు ను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని, ఆలేరు ప్రాంత ప్రజల ఆకాంక్షను ఆలేరు ఎమ్మెల్యే ఉద్దేశ్యపూర్వకంగానే కాలయాపన చేస్తుందని,ఒక సందర్భంగా,ఆలేరు రెవెన్యూ డివిజన్ గా కేసీఆర్ ఒప్పుకున్నారని,ఆలేరు రహదారి బంగ్లాలో అఖిల పక్షం,ప్రజల ముందు ప్రకటించిన ఎమ్మెల్యే ఆ ప్రకటన నేటికీ ఆచరణ కు పూనుకోలేదని అన్నారు.ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం చండూరు,రామాయంపేట, కాటారం,తదితర ప్రాంతాలను రెవెన్యూ డివిజన్ లుగా ప్రకటించిందని, అయినప్పటికీ ఆలేరు ఎమ్మెల్యే కు ఆలేరు ను రెవెన్యూ డివిజన్ చేయడం కోసం ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను, గత తొమ్మిది సంవత్సరాల కాలం లో పరిష్కరించడంలో విఫలం చెంది,నేడు కొత్త గారడీలతో ప్రజలను మరోసారి మోసం చేయడానికి కుట్రలతో,పథకాలతో ముందుకు వస్తుందని ప్రజలు, ఈ పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేరు సబ్ డివిజన్ నాయకులు ఇక్కిరి.కుమార్, కుర్రి. సత్యనారాయణ,పాకాల నరేష్, గుజ్జ.పాండు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే గ్రూప్-1 పరీక్ష రద్దు

నవతెలంగాణ-మోత్కూర్

టీఎస్ పీఎస్సి, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నే గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దయ్యిందని, అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని సీపీఐ(ఎం) ర్ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. ఆదివారం మోత్కూర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేపర్ లీకేజీతో ఇదివరకే ఒకసారి పరీక్ష రద్దయిందని, పరీక్ష రద్దు పై విచారణ జరుగుతుండగానే ప్రభుత్వం మళ్లీ పరీక్ష నిర్వహించిందన్నారు. బోర్డు నిర్వాహకులు, ప్రభుత్వం ఇష్టారాజ్యంగా పరీక్షలు నిర్వహించడంతో హైకోర్టు పరీక్షను రద్దు చేసిందన్నారు.ఈ సమావేశంలో నాయకులు పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు, వెండి యాదగిరి పాల్గొన్నారు.

గీతపారాయణంతోనే పరిపూర్ణ మానవత్వం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

గీతపారాయణం ద్వారానే మానవులలో పరిపూర్ణ మానవత్వం సిద్ధిస్తుందని, వేద పండితులు గట్టు నర్మదావేనుగోపాల చార్యులు అన్నారు.ఆదివారం మండలం లోని శారాజీపేట లో ఆయన మాట్లాడారు. దేశం లోనే మొట్ట మొదటి సారిగా నిర్మించిన నిత్యవిభూతి క్షేత్రంలో ,గీతా స్థూప ప్రారంభోత్సవం ఈ నెల 27 న ప్రారంభిస్తున్నామని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయగలరని కోరారు.గీతను పఠించడం వలన మనోబలం పెంపొందుతుంది అన్నారు.ప్రజల్లో నెల కొన్న నిరాశ, నిస్పృహలు తొలగిపోయి,ఆనందంతో జీవించాలనేదే దీని ప్రధాన ఉద్దేశ్యం అన్నారు.ప్రతి పిల్లవాడు భగవద్గీతను నేర్చుకొని,పరి పూర్ణ మానవునిగా మారాలన్నారు.

అంగన్వాడీల సమ్మెకు ప్రజా సంఘాలు మద్దతు

నవతెలంగాణ-భువనగిరి

ప్రజా సంఘాల నాయకులు అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తామని ప్రజాసంఘాల నాయకులు అన్నారు ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మెలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సిఐటియు ఆఫీసులో ప్రజా సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బూరుగు స్వప్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలు చేస్తున్న సమ్మె పట్ల మొండి వైఖరి వీడాలని, వెంటనే చర్చలు జరపాలన్నారు. న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పిల్లలకు లబ్ధిదారులకు అనేక రకాలైన సేవలు చేస్తున్నారన్నారు. పోషికా ఆహారము అందిస్తున్నారని తెలిపారు. కనీస వేతనాలు లేక కార్మిక చట్టాలు అమలు కాక అనేక శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రి అయితున్న సందర్భంగా మాట్లాడిన మాటలు గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ గౌరవ వేతనం మీద పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేస్తా కనీస వేతనాలు చెల్లిస్తానన్న మాటలు పూర్తిగా విస్మరించడం బాధకరమన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రజాసంఘాలు పూర్తిగా మద్దతు ఇచ్చి సమ్మెను ఉధృతం చేస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటలు బాలరాజు, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరు మల్లేశం ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మనం రాజు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ రామకుమారి, నాయకులు శ్యామల, పద్మ, రుక్మిణి, కళ్యాణి , రుక్మిణి అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

ఫొటో ఎక్స్పోను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

హైదరాబాదులోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్లో అక్టోబర్ 6, 7,8 వ తేదీల్లో నిర్వహించే ఫోటోగ్రాఫర్స్ ఎక్స్పోలో ఫోటోగ్రాఫర్ లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు భీమిడి మాధవరెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్,మండల గౌరవ అధ్యక్షులు పాలకూర్ల యాదయ్య,కొండ శీను,అధ్యక్షుడు పాష,ప్రధాన కార్యదర్శి నీళ్ల రాజు,జిల్లా కార్యవర్గ సభ్యుడు అరవింద్ రెడ్డి,కొండ శ్రీకాంత్,లింగస్వామి,నాగార్జున,సాయి, చిలువేరు శేఖర్,దినేష్ ప్రదీప్,పోచంపల్లి మండల అధ్యక్షుడు పాండు పాల్గొన్నారు.

ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భీమిడి మాధవరెడ్డి ఆధ్వర్యంలో అక్టోబర్ 6,7,8 తేదీల్లో హైద్రాబాద్‌లోని ఎల్‌బీ నగర్‌లోని కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే ఫోటో గ్రాఫర్ల పండుగ ఎక్స్ పో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎగ్జిబిషన్ కార్యక్రమానికి ఫోటో, వీడియో గ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తంబరేని రవీందర్, మండల అధ్యక్షులు తొర్పునూరి సాయిలుగౌడ్, ప్రధానకార్యదర్శి సుక్క స్వామి, కోశాధికారి వనం రుషి, సహాయకార్యదర్శి రోషనగారి రాఘవేంద్రగౌడ్, కందగట్ల కృష్ణ, పగడాల శంకర్, చింతల గణేష్, ఉడుగు రమేష్‌గౌడ్, గంగాపురం కాటంరాజుగౌడ్, విశ్వనాథ్ చంద్రశేఖర్, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, మెట్టు రామచంద్రారెడ్డి, నందగిరి పరమేశ్, రాజపేట శివకుమార్‌చారి, రమేశ్, సుధాకర్, చంద్రశేఖర్, పాండు పాల్గొన్నారు.